ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephones : 74212, 74343

చందా రేట్లు

	పోస్టేజీ లేకుండా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122578

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం!
వారం వారం తప్పక చదవండి
వెల : 50 పైసలు

సంపుటి 13 :: సంచిక 114 | విజయవాడ, అక్టోబరు 25, 1972 బుధవారం | 6 పేజీలు :: 18 పైసలు Inclusive of Excise Duty

ముల్కీ సమస్యపై ఆంధ్ర, తెలంగాణాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం

తాము ప్రయత్నిస్తున్నట్టు ఏలూరులో ఆంధ్ర ప్రాంతం విద్యార్థిప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటన

వారం పది రోజులలో ఇందిరాగాంధితో సంప్రతింపుల తర్వాత తుది నిర్ణయం

డిసెంబర్ 5 అనంతరం ప్రత్యక్ష చర్యకు విద్యార్థుల ప్రతినిధుల అంగీకారం

25 నుంచి ఉభయ గోదావరులు, విశాఖ జిల్లాలలో 75 కళాశాలల విద్యార్థుల నిరవధిక సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) ఏలూరు, అక్టోబరు 24 —

ముల్కీ నిబంధనల వల్ల ఏ ప్రాంతం వారికి నష్టం జరగకుండా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ విద్యార్థి ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఆటు ఆంధ్రప్రాంతం వారికిగాని, ఇటు తెలంగాణా ప్రాంతంవారికిగాని నష్టం జరగకుండా చూస్తామని ఆయన చెప్పారు.

ఈ సమావేశానికి ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతాలనుంచి నుమారు వేయిమంది విద్యార్థి ప్రతినిధులు హాజరయారు.

శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తుత ఢిల్లీలో లేరని, ఆమె ఢిల్లీ తిరిగి వచ్చిన తరువాత వారం పది రోజులలోగా ముల్కీ సమస్యపై తుది నిర్ణయం చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు.

సమగ్ర ఆంధ్రప్రదేశ్ కోసం పోరాడిన వారిలో తామూ వున్నామని, తాము కూడా శ్రీ కాళేశ్వరరావు, శ్రీ ప్రకాశంవంటి వారితో రాష్ట్రంకోసం కృషి చేశామని, సమైక్యతకు తాము వ్యతిరేకులము కామని శ్రీ పి. వి. చెప్పారు.

ఆనాడు తెలంగాణాలోని కొందరు ఈ విధానాన్ని వ్యతిరేకించినప్పటికీ తాము నచ్చచెప్పామని ఆయన పేర్కొన్నారు.

ముల్కీ వ్యవహారం ఇక ముగిసినట్టేనని చెప్పారుకదా. దానిని గురించి వివరించాలని విద్యార్థులు కోరగా న్యాయబద్ధ సమన్యముగింపుకు వచ్చిందని చెప్పామేకాని మొత్తం వ్యవహారం ముగిసినట్టు తాను చెప్పలేదని ఆయన వివరించారు.

ముల్కీ నిబంధనలను అమలు పరచే సందర్భంలో జిల్లాలలో యథాతథ పరిస్థితిని కొనసాగిస్తామని రాజధానిలో తెలంగాణా వారికి ఆంధ్ర ప్రాంతం వారికి 2:1 నిష్పత్తిలో ఉద్యోగాలు వుండేటట్టు చూస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

ముల్కీ నిబంధనలవల్ల ఆంధ్రప్రాంతం వారికి ఎట్టి నష్టం వుండదని ఆయన స్పష్టం చేశారు.

సమావేశానికి అడగుగు మంత్రులు. ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి హాజరయ్యారు. మిగిలిన మంత్రులలో శ్రీయుతులు కాశాని వెంకటరత్నం, అనగాని భగవంతరావు, మండలి, వెంకట కృష్ణారావు, హుడుగ్రీవాచారి, జె. వెంగళరావు, మూర్తి రాజు, శ్రీపతి బయిప్రెడ వున్నారు.

ముఖ్యమంత్రి మొత్తం మూడుగంటలపేపు ప్రసంగించినట్టు తెలుస్తున్నది.

విద్యార్థుల ప్రతినిధివర్గం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌ను కలుసుకుంటారని తెలుస్తున్నది.

విద్యార్థుల ప్రతినిధులు తిరిగి 30వ తేదీన ముఖ్యమంత్రిని కలుసుకుంటారని కూడా తెలుస్తున్నది. ఈ లోగా సమస్య పరిష్కారం కాకపోతే నవంబర్ అయిదవ తేదీ నుంచి ఆందోళన ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

శాంతిభద్రతల పరిస్థితి పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24 — ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కె. రావు నేడు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ బి. ఎన్. కల్యాణరావుతో జరిపిన సమావేశంలో

(మిగతా 8 వ పేజీలో)

తాజావార్త

హైదరాబాద్, అక్టోబరు 24 — ముల్కీ నిబంధనల సమస్యపై నేటి రాత్రి మంత్రి [illegible] సమావేశం ప్రారంభమైన అనుదు తెలుపుతూ కొత్తగా మంత్రులు సమావేశం నుంచి వెలుపలకు వచ్చారు.

క్యాబినెట్ అత్యవసర సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 24 — ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితి గురించి చర్చించడానికి రాష్ట్ర మంత్రివర్గ అత్యవసర సమావేశం నేటి రాత్రి 7 గంటలకు ప్రారంభమై తొమ్మిది గంటలవరకు కొనసాగుతునే వుంది.

సిడ్కో మాస్కో పర్యటన ఫలితాలు

బుధవారంనాడు జరిగే ఆల్ సోవిటిస్టు యూనియన్ కేంద్రకమిటీ రహస్య సమావేశంలో సోవిట్ సిడ్కో పర్యటన వివరాలను తెలియజేశారు.

మిగ్ 21 విమానాలను ఈజిప్టుకు పంపాలని చేయడానికి క్రెమ్లిన్ నాయకులు అంగీకరించారన్న వీరూటి పత్రికా వార్తను అధికారులు, ధృవీకరించలేదు

బందరు, గుడివాడ, తిరుపతి, కడప, అనంతపురంలలో విద్యార్థుల సమ్మె

ముల్కీ సమస్యపై యువతరం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 24 —

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా బందరు, గుడివాడ, అనంతపురం, కడప, తిరుపతి పట్టణాలకు చెందిన కళాశాలలు, హైస్కూళ్ళవిద్యార్థులు తరగతులను బహిష్కరించి, నిరవధిక సమ్మె చేస్తున్నారు.

గుడివాడ ఎ. ఎన్. ఆర్. కాలేజీ హైస్కూళ్ళకు చెందిన విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నేటి నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. కె.టి.ఆర్. శ్రీల కళాశాల విద్యార్థినులు రేపటినుంచి సమ్మెలో పాల్గొంటారని తెలుస్తున్నది.

అనంతపురం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24 — అనంతపురంలోని అర్ట్స్ కళాశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు [illegible] వ్యతిరేకంగా నేడు తరగతులను బహిష్కరించినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారమనట్లు తెలుస్తున్నది.

గత మూడు, నాలుగు రోజులుగా తరగతులను బహిష్కరిస్తున్న చిత్తూరు పట్టణ విద్యా సంస్థల విద్యార్థులు నేడు కూడా తరగతులు బహిష్కరించారు.

సత్యసాయి శ్రీ కుడిపూడి ప్రభాకరరావు మొన్న చేసిన ఒక వక్తృత్వ ప్రకటనలో ముఖ్యమంత్రిని కోరాడు.

చల్లటి ప్రాంతాలకు కోళ్ళ తరలింపు

బెంగుళూరు, అక్టోబరు 24 — మైసూరులోని గుల్బర్గా, రాయచూర్, బీదర్, బీజాపూర్ జిల్లాలు దుర్భిక్షపీడితమైనవి. వరిలింగా ఎండిపోయి లక్షల కోళ్ళు దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. దీనితో మైసూరు నార్లలకోళ్ళను పెంచడానికి బెల్గాం, ఉత్తర కెనరా జిల్లాలలోని అటవీ ప్రాంతాలకు తరలిస్తున్నట్టు రెవిన్యూమంత్రి శ్రీ హుచ్చప్ప గౌడ పత్రికలకు వెల్లడించారు.

[illegible] ప్రభుత్వం అంగీకరించినట్టు చెప్పారు.

అనంతపురం కళాశాలలో

[illegible] కళాశాల విద్యార్థులు [illegible] వ్యతిరేకంగా నేడు తరగతులను బహిష్కరించినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారమనట్లు తెలుస్తున్నది.

తిరుపతిలో విద్యార్థుల సమ్మె

తిరుపతి, అక్టోబరు 24 — తిరుపతిలోని పది కళాశాలల, అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ముల్కీ నిబంధనలు రద్దు చేయాలని కోరుతూ నిన్న సమ్మె చేశారు.

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తూ వేలాది మంది విద్యార్థులు నిన్న పట్టణంలోని ముఖ్యవీధులలో ఊరేగింపు జరిపారు.

బందరులో విద్యార్థుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, అక్టోబరు 24 —

ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని కోరుతూ స్థానిక హిందూ, నోబుల్ కళాశాలల విద్యార్థులు నేడు తరగతులను బహిష్కరించారు.

పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

ఆంధ్రజాతీయ కళాశాల విద్యార్థులు మాత్రం మామూలుగానే తరగతులకు హాజరయ్యారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు విజ్ఞప్తి

అమలాపురం, అక్టోబరు 24 — ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ఆంధ్రప్రాంతంలో విద్యార్థుల, ప్రజల తరఫువారి ప్రయోజనాల రక్షణకు భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడానికి అసెంబ్లీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని కోనసీమ పార్లమెంటు సభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వ్యాపారంలో మందుల కంపెనీల అక్రమాలు

అదుపు చేయడానికి కేంద్రం ఆలోచిస్తున్నదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 —

ఎక్కువగా వాడే మందులు, ముడి సరకులను దిగుమతి చేసుకొనే కంపెనీలు — ముఖ్యంగా వాటాల రూపంలో పెట్టుబడులు గల కంపెనీలు అనుసరించే అవినీతికరమైన విధానాలను అదుపులోకి తేవడానికి ప్రభుత్వం చర్యలకై ఆలోచిస్తున్నది.

ఫ్లాజిల్, ఎరిత్రోమైసిన్, ఇంటా మెటాసిన్, వ్యూరోసమైడ్ లాంటి మందులు అంతర్జాతీయ ధరలకంటె ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్టు కనుగొనినందువల్ల ప్రభుత్వం ఈ చర్యలకు ఆలోచిస్తున్నది.

ప్రభుత్వం తోడ్పాటు చేసుకొన్న పరిశ్రమగా వ్యూరోసమైడ్ తయారుచేస్తున్న కంపెనీ ధరను వెనకానికి తగ్గించివేసినట్టు విశ్వసనీయవర్గాలు పేర్కొన్నాయి.

ఎరిత్రోమైసిన్ లాంటి మందులను ప్రభుత్వ వాణిజ్యసంస్థ ద్వారా దిగుమతి చేస్తున్నది.

ఇష్టం వచ్చిన కంపెనీల నుంచి దిగుమతి చేసుకొనేందుకు ఇచ్చిన హక్కును ఈ కంపెనీలు విదేశాలలోని తమ భాగస్వామ్య కంపెనీలనుంచి అధిక ధరలకు ముడి పరకులను దిగుమతి చేసుకొంటున్నాయి.

పంజాబ్‌లో తిరిగి కల్లోల ప్రజ్వలన

చండీఘర్, అక్టోబర్ 24 — పంజాబ్‌లో నేడు కొత్తగా అల్లర్లు చెలరేగినట్టు వార్తలు అందాయి. లూధియానాలో వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఉరేగింపుజరపడాన్ని నిరోధించడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు.

యూనివర్శిటీ ఆవరణలో గుమికూడిన సుమారు 600 మంది విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపినట్టు ఇక్కడకు అందిన తొలివార్తలు తెల్పుతున్నాయి.

పాటియాలాలోకూడా మెడికల్ కాలేజి విద్యార్థులు ఉరేగింపు చేయడాన్ని నిరోధించారు. వారు రోడ్డుప్రక్కనవున్న ఒక బస్సు స్టాండ్‌కు నిప్పుపెట్టారు. పాటియాలాకు వచ్చే బస్సు సర్వీసులను నేడు నిలుపుదల చేశారు.

నేటి ఉదయం సంగ్రూర్‌లో విద్యార్థుల సమూహం బస్సులపై రాళ్ళు రువ్వారు. పారిశ్రామిక శిక్షణ సంస్థ మినహాగా అన్ని కాలేజీలను మూసివేశారు.

లూధియానా, పాటియాలా, జలంధర్ లలో అన్ని కాలేజీలను మూసివేసినట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

వాస్తవాధీన రేఖ గుర్తింపు కార్యక్రమం

మైలున్నర ప్రాంతంలో మాత్రమే నిర్ణయం జరగవలసి వున్నదని భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 — జమ్మూ-కాశ్మీర్ వాస్తవాధీన రేఖ గుర్తింపు కార్యక్రమంలో ఒకటిన్నర దశరేపు మైలుకు సంబంధించి మాత్రమే నిర్ణయం చేయవలసివున్నదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో అన్నారు.

విన్న లాహోర్‌లో గుర్తింపు కార్యక్రమానికి సంబంధించిన చర్చలలో ఏర్పడిన గురించి ప్రశ్నకు జవాబుగా ఆయన విలేకరులతో పై విషయం చెప్పారు.

ఇటీవల ప్రతినిధి సాయకులతో సంప్రతింపులలో యుద్ధ ఖైదీల విడుదల విషయమై తాను ఎట్టి బాగానం చేయలేదని ఆయన వివరించారు.

ప్రతి అంశాన్ని దాని మంచి చెడులను బట్టి నిర్ణయిస్తారని ఆయన చెప్పారు.

ప్రధాని ఇందిరకు భుట్టో లేఖ

సిమ్లా ఒడంబడికను కాపాడడానికి జోక్యం చేసికోవలసిందిగా వాక్ ప్రెసిడెంట్ విజ్ఞప్తి

ఇస్లామాబాద్, అక్టోబర్ 24 —

జమ్మూ-కాశ్మీర్‌లో వాస్తవాధీనరేఖ గుర్తింపులో కొత్తగా ఏర్పడిన ప్రతిష్టంభన విషయమై పాకిస్తాన్ ప్రెసిడెంట్ జుల్ఫికర్ అలీ భుట్టో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఒక లేఖ పంపినట్టు నేడిక్కడ అధికారవర్గాలు తెలియజేశాయి.

ఈ లేఖను చిన్న స్విస్ రాజ్య ప్రతినిధి ద్వారా పంపారు.

క్రిందటి జూలైలో సిమ్లాలో కుదుర్చుకున్న ఒడంబడికను కాపాడడానికి జోక్యం చేసికోవలసిందిగా శ్రీమతి గాంధిని ప్రెసిడెంట్ భుట్టో తన లేఖలో కోరినట్టు ఇక్కడ కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఉభయ దేశాల పైనికాధికారుల సమావేశంలో సిమ్లా ఒప్పందాన్ని సవరించడానికి ప్రయత్నాలు జరగడంవల్ల ప్రెసిడెంట్ భుట్టో తన తీవ్రఆందోళన వ్యక్తపరచినట్టు కూడా ఈ వార్తలు మాచిస్తున్నాయి.

సరిహద్దులనుంచి సైన్యాల ఉపసంహరణ

తన ప్రయత్నాలకు పాకిస్తాన్ సహకారంపై ఆధారపడివుందని మానెక్ షా వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 —

పరిష్కారం కుదరడానికి తాను చేస్తున్న ప్రయత్నాలకు పాకిస్తాన్ తోడ్పడుతుందని, తద్వారా సైనికుల ఉపసంహరణ త్వరలో జరుగుతుందని, ఆశాభావాన్ని భారత ప్రధాన సైన్యాధికారి జనరల్ మానెక్ షా నేడు వ్యక్తం చేశారు.

ఇక్కడ గత యుద్ధంలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన వారికి సేవా పతకాలను పంచిపెడుతూ జనరల్ మానెక్ షా పై విషయం చెప్పారు. పాకిస్తాన్‌తో ఒక ఒప్పందానికి రావడానికి తన శక్తికొలదీ కృషి చేస్తున్నానని, అయితే, ఒక చేత్తో తట్టట్లు కొట్టలేముగదా అని ఆయన అన్నారు.

గత 18 నెలలుగా భారత సాయుధ దళాలు అగ్ర స్థానాలలో వున్నాయని, వారిని వెనక్కు రప్పించడానికి అన్ని విధాలా కృషి చేస్తున్నానని ఆయన చెప్పారు. అయితే, అది జరిగేవరకు క్లిష్ట పరిస్థితులలో అధికారులు, జవాన్లు తమ విధులు నిర్వహిస్తూ ఉండవలసిందేనని మానెక్ షా చెప్పారు.

సైన్యానికి, ప్రాంతీయ సైన్యానికి, సరిహద్దు భద్రతాదళానికి చెందిన 90 మంది అధికారులకు, జవాన్లకు విశిష్ట సేవా పతకాలను ఆయన పంచిపెట్టారు.

తరువాత జరిగిన కవాతు ప్రదర్శనలో సుమారు 150 మంది అధికారులు, జవాన్లు పాల్గొన్నారు.

అధికారులు, జవాన్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తనకు తెలుసునని వాటిని తొలగించడానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని పదాతి దళాల ప్రధానాధికారి చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన, గత యుద్ధములో చనిపోయిన వారికుటుంబాలకు, యుద్ధ ఖైదీలుగా చిక్కినవారి కుటుంబాలకు ఇస్తున్న పెన్షన్ల విషయం చెప్పారు.

అధికారులు, జవాన్లు కుటుంబాలకు విమాన వసతి కల్పించడానికి ఈ సంవత్సరంలో 65 కోట్ల రూపాయలు వ్యయం చేసినట్టు ఆయన చెప్పారు.

వేతనాలు, పెన్షన్ స్కేళ్ళ విషయం గురించి చెబుతూ, "ఈ విషయంలో వేతన నిర్ణయ సంఘానికి పూర్తి వివేచిక సంపిదానను ప్రభుత్వం మనల్ని మరచిపోదని ఆశిస్తా"నని జనరల్ మానెక్ షా అన్నారు.

కయిరో, అక్టోబరు 24 — ప్రధాని అజిత్ సిడ్కి మాస్కో పర్యటన ఫలితాలను ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ మొన్న తమ ఉన్నతాధికారులతో కలసి సమీక్షించారు.

స్వాధీనంచేసుకొనే జాళి మిల్లుల ఆస్తులపై నిషా

వాటిని తరలించకుండా నిరోధించాలని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 —

అధికారపాటిగా నడవని జాళి మిల్లులను స్వాధీనంచేసుకోవాలన్న ప్రభుత్వ చర్య పర్యవసానంగా, యంత్రాలతో సహా ఆ మిల్లుల ఆస్తులను తరలించే ప్రయత్నాలను నిరోధించి, అప్రమత్తంగా వుండవలసిందిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

అటువంటి మిల్లులలో అవసరమైనంత మంది సెక్యూరిటీ గార్డులను నియమించి ఆస్తులను తరలించే ప్రయత్నాలను నిరోధించవలసిందిగా విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా అందరు ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాసినట్టు అధికార వర్గాలనుబట్టి తెలుస్తున్నది.

మూతపడివున్న, లేక ఎత్తివేసిన 30 కంపెనీలను స్వాధీనంచేసుకొనడానికి మంత్రివర్గానికి విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రతిపాదన చేసింది.

ఈ సమస్యపై ఆర్థిక సమన్వయంపై మంత్రివర్గం కమిటీ కమిటీ శాసనాలను ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలించ లేదు దీనిగా అరిక. పారిశ్రామికాభివృద్ధి విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖల ప్రమేయంతోనే వేర్ కమిటీకి అప్పగించింది.

స్వాధీనం చేసుకునే మిల్లులకు నష్టపరిహారం చెల్లించే సమస్యపై కమిటీ నిర్ణయానికి రాక పోవడంవల్ల, ఈ సమస్యపై తుది నిర్ణయం జరగలేదు.

అమె - అహంకారంతో అవమానించింది!
అతను - అనురాగంతో ఆదరించాడు!
వీరిద్దరి రాగబంధమే విచిత్రబంధం!!

అన్నపూర్ణ ఆర్ట్స్ వారి

విచిత్రబంధం

నిర్మాత D. మధుసూదనరావు
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
అక్కినేని శివాజీగణేశన్

తప్పక చూడండి!

పాపం 'పసివాడి'
ప్రత్యేక విమాన పర్యటన

మీ నగర పర్యటనకు విచ్చేయు పసివాడిని ఈ క్రింది కేంద్రములలో ఆశీర్వదించ కోరుచున్నాము.

నేడే

ఏలూరు ఉ॥ 9 గంటల నుండి 9-30 వరకు
రాజమండ్రి ఉ॥ 10-15 గం. నుండి 10-45 గం. వరకు
కాకినాడ ఉ॥ 11-15 గం. నుండి 11-45 గం. వరకు
విశాఖపట్నం సా॥ 3 గం. నుండి 4 గం. వరకు

రేపే

విజయవాడ ఉ. 9 గం. ల నుండి 10 గం. ల వరకు
గుంటూరు ఉ. 10-30 గం. ల నుండి 11 గం. ల వరకు
తెనాలి ఉ. 11-15 గం. ల నుండి 11-45 గం. ల వరకు
ఒంగోలు మ. 1 గం. నుండి 1-30 గం. ల వరకు
నెల్లూరు సా. 3 గం. ల నుండి 3-30 గం. ల వరకు

లక్ష్మీ కంబైన్స్, లక్ష్మీ ఫిలింస్, లక్ష్మీ ప్రొడక్షన్స్.

1972 అక్టోబర్ 25 బుధవారం
శ్రీ వికారినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ తదియ
తిథి: ఉ॥ 7–57 రోహిణి: రా॥ 10–33
వర్జ్యం: మ॥ 3–23 నుంచి 4–51 వరకు
.. తె॥ 4–41 నుంచి

1972 అక్టోబర్ 26 గురువారం
శ్రీ వికారినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ పంచమి
పంచమి: రా॥ 2–08 మృగశిర: రా॥ 8–29
శే॥ వర్జ్యం: ఉ॥ 6–09 వరకు
.. తె॥ 4–21 నుంచి 5–51 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

భాషాందోళనలు

మాతృ భాషాభిమానం మానవ సహజం. కాని, ఇది మన దేశంలో మాతృభాషా దురభిమానంగా, పర భాషలపట్ల అసహనంగా పరిణమిస్తున్నది. అనేక సందర్భాలలో ఇది దారుణమైన దౌర్జన్యకాండకు దారి తీస్తున్నది.

అస్సాంలో ఈ మధ్య జరిగిన సంఘటనలు ఎంతైనా శోచనీయమైనవి. బెంగాలీ మాట్లాడే అల్ప సంఖ్యాకుల పట్ల అస్సామీ ప్రజల అసహనం మొన్నటి కల్లోలంలో పరాకాష్ఠను చేరుకున్నది. ఉభయ భాషా ప్రజల మధ్య విద్వేషాలకు కొందరు బలికావడం, ఆస్తి పాస్తులు ఎంతగానో నష్టంకావడం జరిగింది.

ప్రస్తుతానికి తీవ్రంగా కాదుగాని, బెంగాల్‌లో మరొక విధమైన భాషాందోళన తలఎత్తుతున్నట్టు కనిపిస్తున్నది. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సోమవారంనాడు డార్జిలింగ్ వెళ్ళినప్పుడు, అక్కడ ఆమె ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా కొందరు ప్రదర్శనలు కొనసాగించారట. నేపాలీ విభాగ అధికార భాషలలో ఒకటిగా చేయాలని, దాన్ని రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చాలని వారి కోర్కె.

ఈ కోర్కె ఎంతకాలంగా వున్నదో తెలియదు గాని, ఇది వింతగానే వున్నది. ఇండియాలో నేపాలీలు పలువురున్నారు. బెంగాల్‌లో వారు కొంత అధిక సంఖ్యలోనే వుండవచ్చు. అయినా, నేపాలీని భారతీయ భాషలలో ఒకటిగా పరిగణించడానికి వీలు లేదు.

కొంతకాలం క్రిందట సింధీని మన జాతీయ భాషలలో ఒకటిగా చేర్చడం జరిగింది. బహుశా, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని బెంగాల్‌లోని నేపాలీలు తమ భాషను కూడా ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చవలెనని కోరుతున్నారేమో తెలియదు. అయితే, సింధీ విషయం వేరు. భారత ఉపఖండం విభజనకు ముందు సింధు రాష్ట్రం ఇండియాలోనిది. విభజన తర్వాత లక్షలాది సింధీలు తమ రాష్ట్రాన్ని విడిచిపెట్టి ఇండియాకు కాందిశీకులుగా వచ్చి స్థిరపడ్డారు. అందువల్ల వారి మాతృభాష పరిరక్షణకుగాను సింధీని మన జాతీయ భాషలలో ఒకటిగా గుర్తించడం జరిగింది.

కాని, నేపాలీ భాష విషయం భిన్నమైనది. నేపాల్ మొదటినుంచి స్వతంత్ర దేశం. దాని ప్రజలకు, భారత ప్రజలకు మతంలో, సంస్కృతిలో, ఆచార వ్యవహారాలలో ఎంతైనా సన్నిహితత్వం వుండవచ్చు. కాని, నేపాల్ ఎన్నడు భారత దేశంలో రాజకీయంగా ఒక భాగంగా లేదు.

అందువల్ల నేపాలీని భారత జాతీయ భాషలలో ఒకటిగా చేర్చవలె నన్న కోర్కె విడ్డూరంగానే కనిపిస్తుంది. ఇండియాలో ఎంతో కొంత సంఖ్యలో ఎన్నెన్ని జాతుల ప్రజలు లేరు; వారు తమ తమ భాషలను భారత జాతీయ భాషలుగా గుర్తించవలెనని కోరడం ఎంత అసమంజసం కాగలదో, నేపాలీల కోర్కె కూడా అంతే అసమంజసం కాగలదు.

ఈ అసామంజస్యాన్ని అటుంచి, డార్జిలింగ్ సభలో ప్రధాని శ్రీమతి గాంధి చెప్పినట్టు దేశాన్ని ఎన్నెన్నో ఇతర సమస్యలు, ముఖ్యంగా ఆర్థిక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. ఈ సమయంలో అస్సామీ ప్రజలు గాని, నేపాలీలు గాని భాషా సమస్యపై ఆందోళనచేయడం హర్తాళ్లు జరుపుచేయడం ఇవి దేశాభివృద్ధి కృషికి ఉపయోగపడవలసిన తమ శక్తిని స్వల్ప విషయాలపై వృథా చేసుకొనడమే కాగలదు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం జరిగిన తర్వాతకూడా భాషా వివాదాలు సమసిపోకపోవడం విచారకరం. నిజానికి, ఆ తర్వాతనే ఈ వివాదాలు మరింత ఎక్కువగా జరుగుతున్నట్టు తోస్తుంది. ఒక జాతిగా వీటికి ఇకనైనా మనం స్వస్తిచెప్పడం, ఇతర అత్యవసర సమస్యలపై దృష్టిని కేంద్రీకరించడం జరగాలి.

ఉత్తర, దక్షిణ ఎమెన్‌ల ఏకీకరణ

ఉభయ ప్రతినిధి వర్గాల అంగీకారం

కయిరో, అక్టోబరు 24— ఉత్తర దక్షిణ యెమెన్‌ల ఏకీకరణకు ఉభయప్రాంతాల ప్రతినిధివర్గాలు అంగీకరించినవని మధ్యప్రాచ్య వార్తా సంస్థ వెల్లడించింది.

ఈ ఒప్పందం విన్న జరిగినట్టు, రెండు ఎమెన్‌లలోని అన్ని సంస్థలను విలీనం చేయడానికి అంగీకరించారని వార్తాసంస్థ వివరించింది.

నాలుగు వారాలుగా జరుగుతున్న ఎమెన్ పరిహద్దు వివాదం పరిష్కారానికి ప్రయత్నించడానికి నిన్న దక్షిణ, ఉత్తర ఎమెన్ ప్రతినిధి వర్గాలవారు సమావేశం జరిపారు.

అరబ్‌లో మధ్యవర్తుల బృందం ప్రతిపాదించిన యుద్ధవిరమణ సమస్య పరిష్కార ప్రతిపాదనలతో పాటు ఏకీకరణ సూచనను కూడా వీరు పరిశీలించారు.

ఒప్పందం ప్రకారం ఒక ప్రత్యక్ష సంఘం ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందిస్తుంది. దానిపై దేశవ్యాప్తంగా రిఫరెండం జరుగుతుంది. అనంతరం ఉభయ ప్రాంతాల శాసనసభలు దానిని ఆమోదించాలి.

రెండు ఎమెన్‌ల విలీనీకరణ అమలుకు చర్యలను శాశ్వాతిక ప్రభుత్వం పర్యవేక్షిస్తుంది.

శాశ్వాతిక ప్రభుత్వంలో పానా కేంద్రంగా ఒక సంప్రతింపులసంఘం ఏడెన్ కేంద్రంగా ఒక ప్రజా అసెంబ్లీ వుంటాయి.

ఫిలిప్పీన్స్‌లో తిరుగుబాటు

59 మంది మరణం

మనిలా, అక్టోబరు 24— ఫిలిప్పీన్స్‌లో ఫెర్డినాండ్ మార్కోస్‌కువ్యతిరేకంగాజరిగిన మావో అనుకూల వర్గాల తిరుగుబాటు పలితంగా 25 గంటల పోరాటంలో 59 మంది మరణించారు.

విదేశాలలో శిక్షణపొందిన గెరిల్లాలు ఈ పోరాటంలో పాల్గొన్నారు. మనిలాకు 650 కిలోమీటర్ల దూరానగల సురావి నగరం వద్ద శనివారంనాడు ఈదాడి జరిగింది.

ఖమ్మంజిల్లాలో ఆకలిచావులు—అధికార, అనధికారుల వాదోపవాదాలు

ఉభయ ప్రతినిధి వర్గాల అంగీకారం

కయిరో, అక్టోబర్ 24— ఉత్తర దక్షిణయెమెన్‌ల ఏకీకరణకు ఉభయప్రాంతాల ప్రతినిధివర్గాలు అంగీకరించినవని మధ్యప్రాచ్య వార్తా సంస్థ వెల్లడించింది.

ఈ ఒప్పందం విన్న జరిగినట్టు, రెండు ఎమెన్‌లలోని అన్ని సంస్థలను విలీనం చేయడానికి అంగీకరించారని వార్తాసంస్థ వివరించింది.

నాలుగు వారాలుగా జరుగుతున్న ఎమెన్ పరిహద్దు వివాదం పరిష్కారానికి ప్రయత్నించడానికి నిన్న దక్షిణ, ఉత్తర ఎమెన్ ప్రతినిధి వర్గాలవారు సమావేశం జరిపారు.

అరబ్‌లో మధ్యవర్తుల బృందం ప్రతిపాదించిన యుద్ధవిరమణ సమస్య పరిష్కార ప్రతిపాదనలతో పాటు ఏకీకరణ సూచనను కూడా వీరు పరిశీలించారు.

ఒప్పందం ప్రకారం ఒక ప్రత్యక్ష సంఘం ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందిస్తుంది. దానిపై దేశవ్యాప్తంగా రిఫరెండం జరుగుతుంది. అనంతరం ఉభయ ప్రాంతాల శాసనసభలు దానిని ఆమోదించాలి.

రెండు ఎమెన్‌ల విలీనీకరణ అమలుకు చర్యలను శాశ్వాతిక ప్రభుత్వం పర్యవేక్షిస్తుంది.

శాశ్వాతిక ప్రభుత్వంలో పానా కేంద్రంగా ఒకసంప్రతింపులసంఘం ఏడెన్ కేంద్రంగా ఒక ప్రజా అసెంబ్లీ వుంటాయి.

క్రరవు వంతెళ్ళలో తిండి తిప్పలులేక జనం మలమల మాడుతున్న అనేక ఇతర జిల్లాలకంటె ఖమ్మం జిల్లాలో పరిస్థితి కొంత మెరుగు అనిపిస్తున్నది. అయినా ఈ జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్ళినా ఆకలిచావుల గురించి వాదోపవాదాలు ఉత్సాహంగా వినిపిస్తున్నాయి. ఎవరూ తిండిలేక చావలేదని అధికారులు చెప్పే మాటలను ఎవ్వరూ పట్టించుకొనడం లేదు. ఇటీవల హైదరాబాద్‌నుంచి వెళ్ళి జిల్లాలో సుమారు అయిదువందల మైళ్ళ ప్రాంతం నడుగురోజులు పర్యటించిన వృత్తికా విలేకరుల బృందాన్ని ఆకలిచావుల ఉదంతాలే ప్రముఖంగా ఆకర్షించాయి.

తిండిలేక అనేకమంది ఆకలితో మరణించారని పలువురు రాజకీయ నాయకులు పార్టీల విభేదాలు లేకుండా విలేకరులకు వివరించడం జరిగింది. అయితే హోదా విమిత్తం లేకుండా అన్ని తరగతుల ప్రముఖులూ కాదుకాదు ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

మొత్తం జనాభాలో సుమారు మూడవవంతుకు పైగా, దాదాపు నాలుగు లక్షలమంది హరిజనులు, గిరిజనులు వున్న ఖమ్మం జిల్లాలో సుమారు రెండు వందలమంది తిండిలేక పస్తులువిడుకొని అకు అలమటిని చనిపోయారని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ టి. వి. ఆర్. చంద్రం చెప్పారు.

పరశురామచంద్రపురం, భద్రాచలం పంచాయతీ సమితులలోనే 16 ఆకలిచావులను గురించి తాము స్వయంగా విచారించామని శ్రీ చంద్రం గిట్టిగా చెప్పారు. ఆకలిచావుల గురించి ఖుజువుచేసేందుకు ఆయన తన సంపత్తిలోని వ్యక్తపరచగా. బహుశా ఈ వివాదంలోకి దిగజలచుకొనకనో ఏమో జిల్లా పరిషత్తు అధ్యక్షులు మాత్రం మూతో మాట్లాడేందుకు వీలులేన్నారు.

ఆకలిచావులు సంభవించినమాటవాస్తవమేనని చెప్పిన కాంగ్రెసు నాయకులు శ్రీ చేకూరి కాశయ్య, శ్రీ పాటిబండ్ల నాగేశ్వరరావు. సి. పి. ఐ. నాయకుడు శ్రీ బి. రామకోటేశ్వరరావు కేవలం సంఖ్య విషయంలో మాత్రమే శ్రీ చంద్రంతో విభేదించారు.

"మా వాదనను అధికారులు అంగీకరించారు. ఏవేవో దుగ్ధతలతోనో లేక కలరాతోనో ఈ చావులు సంభవించాయని వారంటారు. ఈ వాదనను అంగీకరించనప్పటికీ తినరాని ఆకులకూడులు, దుంపలు తినేది ఇతర తిండిలేక మాడే వాళ్ళేనన్న సంగతి విస్మరించకూడదు" అని ఈ ముగ్గురు నాయకులు అన్నారు.

ఎక్కడెవా ఆకలిచావు సంభవిస్తే తక్షణం అధికారులు వెళ్ళి మృతుని బంధువులకు ఏదో ముట్టచెప్పి కాని, లేక బెదిరించికాని అతడు ఆకలితో చనిపోలేదని, వాళ్ళాలా పుచ్చుకుంటున్నారని కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ చేకూరి కాశయ్య ఆరోపించారు.

కలెక్టర్ ఖండన

అయితే, జిల్లా కలెక్టర్ జీలానీ ఈ ఆరోపణ నిరాధారమైనదని బచ్చితంగా చెప్పారు. ఆకలిచావు ఆరోపణతమకు తెలిసినప్పుడు బాధ్యతగల ఉన్నతాధికారులను విచారణకు పంపించి ఈ ఆరోపణచేసిన నాయకులను కూడా ఆగ్రామం వెళ్ళి విరూపించవలసిందిగా కోరగా, వారు వెళ్ళలేదని కలెక్టర్ చెప్పారు.

ఆకలిచావు ఉదంతం తన వ్యక్తికి వచ్చినప్పుడు తాను ఆగ్రామం వెళ్ళ వ్యక్తిగా విచారణజరుపగా, మృతుని ఇంట్లో ఆ రోజు వంటచేసిన జరిగినట్టు, పిల్లలుంద పప్పులతో భోజనాలు చేసినట్టు తెలిసినదని, గ్రామస్థులతో విచారణ జరుపగా అతడు వాంతులు, చేసులతో చనిపోయాడని తెలిసినదని బూర్గంపాడు తహసిల్దారు శ్రీ కె. జోసా మూతో చెప్పారు.

పాల్వంచ తహసిల్దారు శ్రీ సదానందరెడ్డి, ఇల్లెందు తహసిల్దారు శ్రీ దుర్గంగారావు కూడా ఈ విధంగానే చెప్పారు. ఈ ముగ్గురు అదనపు జిల్లాలైన

"ఆంధ్రజ్యోతి" హైదరాబాద్ ప్రతినిధి

సీనియర్ అధికారులు. మారుమూల ప్రాంతాలలో కూడా తిండి గింజల కొరత లేదని ఈ ముగ్గురు అధికారులేకాక భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీ రామచంద్రన్ వమ్మల్ కూడా ఎంతో విశ్వాసంతో వివరించారు.

కొనుగోలు శక్తి కొరత

ఏర్పడిన పూర్తి చేసిన సమయానికి మాకు ఏర్పడిన అభిప్రాయం కూడా జిల్లాలో తిండిగింజలకు కొరత లేదనేది. కొరతగా వున్నది కేవలం జనం కొనుగోలు శక్తే.

ఆమోదింపబడిన కడుపు నిండుటకు అమలు జరిపేందుకు ధనం వున్నా, అవసరమైన యంత్రాంగం లేదు. మార్కెట్‌లో నిల్వలు, తదితర ఆహార దాన్యాలు సమృద్ధిగా దొరుకుతున్నా, తారస్థాయి నందున్న ధరలు చెల్లించేందుకు ప్రజల దగ్గర డబ్బు లేదు. అందుకే జిల్లాలో సుమారు సగానికిపంచె ఎక్కువ జనాభా ఒక రోజు తింటే నాలుగు రోజులు తినకుండా మందే దొక్కాలతో ఎదుకుంటున్నారని ఈ జిల్లా పరిస్థితిపై పరిశీలించవచ్చు.

భద్రాచలానికి సమీపాన గిరిజన ప్రాంతంలో సగానికి సగం ఇసుక కలిసిన నూకలు కిలో రూపాయి నలభై నుంచి యాభైపైసలు. ఇల్లెందు పట్టణంలో పిక్కలు సైతం అసహ్యించుకునే ఎండుకూర వనికిరాని మొద్దు బియ్యం కిలో రూపాయి పావలా. ముప్పయి పైసలు అమ్మడం ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. కిలోకు రూపాయి నలభై పైసలనుంచి డెబ్బయి అయిదు పైసల వరకు పెంచగలిగితే జిల్లాలో ఎక్కడ కావాలంటే అక్కడ మంచి బియ్యం దొరుకుతాయి. కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి పర్మిట్లు వుండి, లేకుండా కూడా ఈ జిల్లాకు వుప్పుడంగా బియ్యం రవాణా జరుగుతున్నట్టు చెబుతున్నారు.

సరంభాగం అదనపులతోపాటు 6100 చదరపు మైళ్ళ విస్తీర్ణం వున్న ఖమ్మం జిల్లాలో కొన్ని ప్రాంతాలు జిల్లా కేంద్ర స్థానంనుంచి రెండు, మూడువందల మైళ్ళదూరంవుండి పక్రమ రవాణా సౌకర్యాలు కూడా లభించలేవు.

వ్యవసాయ యోగ్యమైన సుమారు 15 లక్షల ఎకరాల భూమిలో పదకొండు లక్షల ఎకరాలే సాగు కింద ఉన్నవి. సాధారణ వర్షపాతం 41 అంగుళాలలో ఈయేడు సగం కూడా లేదు. అందువల్ల ప్రధాన ఖరీఫ్‌పంటలు పత్తి, జొన్న, పెసర, కందులు పూర్తిగా దెబ్బతిన్నాయి.

కాలం సరిగా కలిసివచ్చిన సంవత్సరం రాష్ట్రం మొత్తంమీద పండే జొన్నలో సుమారు పదవవంతు పండించే ఈజిల్లా మొత్తం ఆహారధాన్యాలఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌లో అయిదవస్థానమో, ఆరవస్థానమో ఆక్రమిస్తుంది. ఈయేడు పరిస్థితి పూర్తిగా తారుమారైంది.

ఏటా పశ్చిమబెంగాల్‌కు అయిదారు వందల వ్యాగన్ల పప్పుదినుసులు కేవలం మధిరమండే ఎగుమతిగా, ఈయేడు ఒక్క వ్యాగన్ కూడా దొరికేట్టు లేదని అ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి దుగ్గినేని వెంకటరామమ్మ చెప్పారు.

రాబోయే పరిస్థితి కొంత ఆశాజనకంగానే వున్నదని చాటిస్తున్నట్టు కలెక్టరు జీలానీ చెప్పారు.

జిల్లాలో ప్రధానమైన అయిదు మధ్యతరగతి నీటి పనులలో, మధిర తాలూకాకు చెందిన 18 వేల ఎకరాలకు నీరు యిచ్చే వైరా, ఖమ్మం తాలూకాలో సుమారు 20 వేల ఎకరాలకు నీరు సమకూర్చే పాలేరు ప్రాజెక్టులు ముఖ్యమైనవి. సాగర్ నీరు పాలేరుకు అందించకపోతే అక్కడ నేద్యంలో వున్న 17 వేల ఎకరాల భూమిలో వరి చేతికి రాదు. నారు పూర్తిగా తగ్గిన పైర్లా ప్రాజెక్టుక్రింద ఈయేడు సాగుచేసిన 11 వేల ఎకరాలలో నాలుగైదు వేల ఎకరాలలో పండయినా కాపాడాలన్న ఆతృతతో ఉన్న నీటినే పోలీసు సహాయంతో క్రమబద్ధం చేసి పంచుతున్నారు.

జిల్లా జనాభాలో నూటికి సుమారు 70 మందికి వ్యవసాయమే ఆధారం. దాదాపు రెండు లక్షల మంది మొత్తం చిన్న పెద్ద రైతులు వుండగా, మొత్తంమీద మూడులక్షల పరిశ్రమవ్యవసాయ కార్మికులు వున్నట్టు అంచనా. మొత్తం రైతుకూలి జనాభా అయిదులక్షలలో యాభై ఆరవై వేల మందికి ఇస్తే మిగతావారికి ఈ యేడు పనిపాటలు లేకుండా పోయాయి.

వరుసగా రెండు సంవత్సరాలు కొన్ని ప్రాంతాలు తుపానుకు గురి కావడం, మరికొన్ని ప్రాంతాలు మూడు సంవత్సరాలుగా కరవును ఎదుర్కొనవలసి రావడంతో పరిస్థితి విషమించింది. సుమారు ఇరవై పెద్ద చెరువులలో కేవలం నాలుగైదింటిలో మాత్రమే కొంత నీరు లభిస్తున్నది. ఈ చెరువుల క్రింద 25 నుంచి 50 శాతం వరకు భూమి సాగులోకి వచ్చింది. (శేషం)

జీవవాక్యం

పంట చేలకు నీటి కొరత

ఈసంవత్సరం 'జకింగ్‌హామ్ కెనాల్' కింద మాగాణి సాగు నాట్లువేస్తున్నవారు వ్యవసాయానికి నీరు లేదని బాధపడుతున్నారు. చేతి ఎకరాలు సుమారు వేసినవి ఎండిపోయాయి. మరికొన్ని నారు కొని, మరల మిత్తి చేసి నాట్లు వేసుకోవాలి. దానికి రైతులు ఎంతో బాధపడుతున్నారు.

మధ్యలో చేలు పడుగురో నుయిగిపోయినా బాధలను తగ్గించలేదు.

ఇప్పుడు తీరా చేలు ఈని, పొలుపోసుకొనే సమయానికి బాధలను పూర్తిగా తగ్గించాడు.

కృష్ణానదిలో నీరు లేదు. అందువలన కాలువలను కట్టివేయడం జరిగిందని చెబుతున్నారు. ఇప్పుడు చేలకు నీరు అవసరం.

నీరు వున్నప్పుడు ఎందుకని విల్వ వుంచలేదు. అప్పుడు నీరు సముద్రంలోనికి వదలివేశారు. ఇప్పుడు నీరు లేకపోవడంచేత మాగాణి భూములలో ఈనిన చేలు అరగింజ వేయడం. ఎండిపోవడం జరుగుతున్నది.

వెంటనే పుష్కలంగా నీరు వదలి లక్షలాది ఎకరాల పైర్లను కాపాడవలెనని ప్రార్థిస్తున్నాను.

నన్నపనేని నాగేశ్వరరావు,
దుగ్గిరాల, గుంటూరుజిల్లా.

నర్సరావుపేట సమితిలో హయ్యర్ గ్రేడ్ టీచరు అభ్యర్థుల ఇక్కట్లు

నర్సరావుపేట పంచాయతీ సమితిలోయిటీవల యేర్పడిన హయ్యర్ గ్రేడ్ వుపాధ్యాయుల బదిలీలు 12–10–72న జరిగిన ఇంటర్వ్యూకు ఎంప్లాయిమెంటు ఆఫీసుద్వారా అభ్యర్థులను పిలిచి ఇది కేవలము హయ్యర్ గ్రేడ్ టీచర్లకండ్లనీరు తుడుచుటకు మాత్రమేనని తెలియచున్నది ఈ సమితిలో ఎంప్లాయిమెంటు ఆఫీసునుంచి పిలుపులు యిచ్చే మొదటి పర్యాయము.

1962 సంవత్సరములో హయ్యరు గ్రేడ్ ట్రైనింగ్ రద్దుచేసారు. కాగా అప్పటిలో వుత్తీర్ణులైన హయ్యరు గ్రేడ్ ట్రైనీస్ ఈ రోజువరకు వుద్యోగములకై కార్యాలయములు కట్టుకొని ఎంప్లాయిమెంటు ఆఫీసుచుట్టూతిరుగుచుండగా కనీసము ఈ సమయంలో నైనా వారికి కేటాయించబడిన ఉద్యోగపు ఖాళీలలో వారిని తీసికొనక వారిని నిరుద్యోగులుగా తయారుచేయుట తగని విషయం. ముఖ్యముగా పి. డి. టి., డి. ఇ. టి. తదితర పెద్దలు ఈ క్రింది విషయాన్ని దృష్టియందుంచుకొని హయ్యర్‌గ్రేడ్ ట్రైనీలకు న్యాయము చేకూర్చగలరని విశ్వసించుచున్నాను.

సెకండరీ గ్రేడ్, బి. ఇ. డి. టీచరు అభ్యర్థులకు ఈ ఉద్యోగము కాకపోయినా, ఇతర ఉద్యోగములకైనను అవకాశము కలదు, కాని హయ్యర్ గ్రేడ్ వారికి అట్టి అవకాశము లేదు. వారికి ఈ ఉద్యోగము దొరకకపోతే వేరు ఉద్యోగము తప్ప వేరే గత్యంతరం లేదు.

ఈ విషయాలను దృష్టియందుంచుకొని బి.డి.ఓ. తదితర విద్యాధికారులు, రాష్ట్ర విద్యాశాఖామాత్యులు వీరిని గురించి తగు శ్రద్ధవహించి నర్సరావుపేట సమితిలోని హయ్యర్ గ్రేడ్ వారికి న్యాయం చేకూర్చగలరని విశ్వసించుచున్నాను.

టి. ఈశ్వరరెడ్డి,
కార్యదర్శి,
యువజన సంఘం, లింగంగుంట్ల,
నర్సరావుపేట పంచాయతి సమితి.

అధికార పార్టీ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు

ప్రతిపక్షాలు కలసికట్టుగా ఎదుర్కొనాలని శ్రీ వీరేంద్రపాటిల్ ఉద్ఘాటన

పూనా, అక్టోబరు 24—

అధికారపార్టీ నిరంకుశ వైఖరిని అరికట్టడానికి ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సోషలిజంలపట్ల విశ్వాసంగల ప్రతిపక్షాలన్నిటి మధ్య సహకారం ఉండాలని మాజీ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చెప్పారు.

"ఈ పనిని వెంటనే గనుక చేయకపోయినట్టయితే, దేశంలో ప్రజాస్వామ్యానికి భవిష్యత్తు వుండదని శ్రీ పాటిల్ అన్నారు. ఈ వాదాంతంలో ఇక్కడి జరగబోయే పాత కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశం సందర్భంగా ప్రకటించే పార్టీ పత్రిక ప్రత్యేక సంచికలో వ్రాసిన వ్యాసంలో శ్రీ పాటిల్ పై విషయం పేర్కొన్నారు.

నేడు ప్రజా జీవితంలో నైతిక ప్రమాణాలు క్షీణించి పోయాయని మైసూర్ ప్రదేశ్ పాత కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు చెప్పారు.

సోషలిజం పేరుతో ప్రభుత్వం ఏదర్శాలు తీసుకోవాలని సంకల్పించినా, వాటికి అంత సుంటూ కనిపించడంలేదని, వాగ్దానాలు చేయుడం. తగిన కాలంలో అందుకనుగుణంగా పనిచేయకపోవడం జరుగుతున్నదని శ్రీ పాటిల్ చెప్పారు.

పార్టీలు మార్చిడి సామాన్య విషయమైపోయిందని, అధికార పార్టీ నాయకులు ఇందుకు ప్రోత్సాహం ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ దోరణులను గనుక అరికట్టకుండా కొనసాగితే స్తే ప్రజాస్వామ్యం భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని శ్రీ పాటిల్ హెచ్చరించారు. ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను ఏర్పాటు చేయుగల రాజకీయ పార్టీలు ఉన్నాయన్న అభిప్రాయాన్ని ప్రజలకు కలిగించడానికి ప్రజాసేవలో వున్న వివేకవంతులైనవారు ముందుకు రాకపోయినట్టయితే, మన ప్రజాస్వామ్యానికి భవిష్యత్తు లేదని ఆయన చెప్పారు.

అందువల్ల, వివాదాలు, అవరణలు రాని కార్యక్రమాలకు మొగ్గుపోవలసిన శ్రీ పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పొరపాటున గనుక నిరంకుశ స్వభావం కలిగిన వ్యవస్థను బలపర్చినట్టయితే, దేశం అభివృద్ధి చెందదని ఆయన అన్నారు.

రాజ్యసభలో మాజీ పాతకాంగ్రెసు నాయకుడు శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి వ్రాసిన మరొక వ్యాసంలో, దేశంలో రాజకీయ వాతావరణం పూర్తిగా కలుషితమైపోయిందని ఆరోపించారు. పార్టీ లోపలగాని, ప్రతిపక్షం ద్వారా గాని, పత్రికల ద్వారా గాని విభిన్నాభిప్రాయం వ్యక్తంచేస్తే, నిరంకుశంగా అణచివేయడం గాని, నిందల్వాహ పరచడంగాని జరుగుతున్నదన్నారు. రాజకీయాలలో వీరావాదన ఎక్కువైందన్నారు.

నక్సలైట్లచే సర్పంచ్ దారుణ హత్య

గుంటూరు జిల్లా గ్రామంలో

హైదరాబాద్, అక్టోబర్ 24— గుంటూరు జిల్లాలోని ఎంగిలిపురం గ్రామ సర్పంచ్‌తో సహా ఉన్నదు వ్యక్తులను నక్సలైట్లని చెప్పబడుతున్నవారు గత అదివారం రాత్రి కత్తులతో పొడిచి హత్య చేసినట్టు వెలిక్కడికు ఆలస్యంగా అందిన అధికార వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

20 మంది నక్సలైట్లు సర్పంచ్ కుప్తి రామయ్య ఇంటిపై దాడిచేసి, కత్తులతో పొడిచి చంపినట్టు ఆ వర్తమానంలో తెలియజేశారు. ఆరుగురాలు, నలుగురో వారు దోపుడుగా గ్రామస్థులు వారిని వెంబడించారు. ఆ సందర్భంగా జరిగిన సంఘర్షణలో శ్రీ టి. వెంకటేశ్వర్లు అను గ్రామస్థునికి కత్తిపోట్లు తగిలి చనిపోయాడు. గ్రామస్థులు ఒక నక్సలైట్‌ను పట్టుకొన్నారని ఆ వర్తమానం వల్ల తెలుస్తున్నది.

మూఢ నమ్మకానికి కన్నకొడుకు బలి

బెంగుళూరు, అక్టోబర్ 24— స్వంతంగా నిర్మించుకున్న ఒక ఇంటికి బలిగా తన కన్న కొడుకునే అర్పించబోయిన ఒక ఘోర సంఘటన ఒకటి ఇక్కడికి తెలియవచ్చింది.

కోలారు జిల్లాలోని ఒక గ్రామవాసి అయిదేళ్ళ వయసుగల తన్న కొడుకును బలిఇచ్చినట్టు అతని భార్య పోలీసులకు రిపోర్టుచేసింది.

అభివృద్ధి సహాయంలో తగ్గుదల ధోరణులు

కొలంబో ప్రణాళికా మండలి నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24—

అభివృద్ధి సహాయంలో తగ్గుదల ధోరణులను అరికట్టడానికి, దక్షిణ, ఆగ్నేయాసియాలలోని వర్ధమాన దేశాలకు సాంకేతిక సహాయం అవసరాలను తీర్చడానికి ఉన్నతాధికార కొలంబో ప్రణాళిక సంప్రతింపుల సంఘం కృషి చేస్తుంది.

ఆ సంఘం 22 వ సమావేశం వచ్చే వారంలో ఇక్కడ ప్రారంభమౌతుంది.

దక్షిణ, ఆగ్నేయ ఆసియాలో సాంకేతిక సహకారం గురించి కొలంబో ప్రణాళికా సంఘపు వార్షిక నివేదిక (1971) నేడిక్కడ విడుదల చేశారు. 1968 నుంచి గత మూడు సంవత్సరాలలోను సహాయం తగ్గుతున్నట్టు ఆ నివేదికలో పేర్కొన్నారు. 1968 లో 2, కోట్ల డాలర్ల వ్యయంకాగా, 1971 లో వ్యయం 1.6 కోట్ల డాలర్లు అంటుందని శాశ్వాతికంగా అందనున్నదట.

భారతదేశంతో సహా కొలంబో ప్రణాళికలో 18 దేశాలకు సభ్యత్వం ఉంది. బంగ్లాదేశ్‌కు రిపోర్టు సమావేశంలో పూర్తి సభ్యత్వం లభించవచ్చు.

1970 లో వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న అభివృద్ధి సమస్యల దృష్ట్యా సాంకేతిక సహాయం ఎక్కువ అవసరమని ఆ నివేదికలో పేర్కొన్నారు.

సైన్సర్థిక సమస్యల పరిష్కారానికి, హరిత విప్లవంద్వారా సాధించిన విజయాలను సంఘటితపరచుకోవానికి వ్యవసాయ పరిశోధన, సర్వేలు, విస్తరణ, శిక్షణను అధనంగా సాంకేతిక సహాయం చేయవలసి వుందని ఆ నివేదికలో తెలియజేశారు.

వర్ధమాన దేశాలనుంచి వస్తున్న మొత్తం సహాయంలో 59 శాతం భారత దేశం ఇస్తున్నది. భారత దేశం చేస్తున్న సహాయంవల్ల ప్రధానంగా నేపాల్, భూటాన్ దేశాలు లాభిస్తున్నాయి.

కొలంబో ప్రణాళిక క్రింద 887(కోట్ల రూపాయల విలువగల పెట్టుబడి సహాయం. సాంకేతిక సహాయం భారత దేశానికి లభించింది. ఆనహాయం ప్రధానంగా ఇంగ్లండ్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్ దేశాలనుంచి వచ్చింది.

నేపాల్‌కు భారత దేశం 1972 మార్చి వరకు చేసిన సహాయం 80 కోట్ల రూపాయల మేరకు ఉంది. నేపాల్‌కు వార్షిక ఎంతవస్తు ప్రణాళికా కాలంలో భారతదేశం చేసే సహాయం 46 కోట్ల రూపాయల వరకు ఉండవచ్చు.

పరస్పరం అంగీకరించిన ప్రాజెక్టుల నిర్మాణానికి భూటాన్‌లో అప్పు చేయడానికి 20 కోట్ల రూపాయలు కేటాయించారు.

1971 సంవత్సరం చివరివరకు నేపాల్, సింహళం, మలేసియా, థాయిలాండ్, ఫిలిప్పీన్స్, అఫ్ఘనిస్తాన్, ఇండోనేసియా, బర్మా దేశాలకు చెందినవారికి వివిధ రంగాలలో శిక్షణ ఇవ్వడానికి 4004 నిపుణులు ఇండియా కల్పించింది.

రాశిఫలం

25–10–1972 బుధవారం

పరీధావి ఆశ్వయుజ బహుళ తదియ. తదితి బుధవారం. రోహిణీ నక్షత్రం. వ్యాపారేతరకార్యాలకు మంచి రోజు. రోహిణీ నక్షత్రం సమస్త దోషాలను పోగొట్టి శుభమిచ్చే నక్షత్రం. రైతులకున్ను క్షేమకర నక్షత్రం.

మేషం, చిక్కులమధ్య కొద్ది సంతోషం. సంతృప్తి కనవచ్చుతవి. ముఖ్యవసరాలకు ఇబ్బందివుండదు. ఇంటికి వచ్చిన అతిథులకు గౌరవంగా ఆతిథ

వియత్నాం శాంతి చర్చలలో అభివృద్ధి

థియూతో సంప్రతింపుల అనంతరం వాషింగ్టన్ తిరిగి వచ్చిన కిసింజర్ వెల్లడి

వాషింగ్టన్, అక్టోబరు 24— సైగాన్‌నుంచి గత రాత్రి తిరిగివచ్చిన హెన్రీ కిసింజర్ వియత్నాం శాంతి సంప్రతింపులలో కొంత అభివృద్ధి కనిపిస్తున్నదని చెప్పారు.

విక్సన్ ప్రత్యేకదూత కిసింజర్ ఇక్కడకు వచ్చిన వెంటనే వైట్ హౌస్‌లో ప్రెసిడెంటును కలుసుకున్నాడు.

దక్షిణవియత్నాం ప్రెసిడెంటు థియూతో సుదీర్ఘ చర్చలలో అభివృద్ధి సాధించినట్ట చెప్పడం మినహా ఆయన విలేకరులతో ఇంకేమీ చెప్పలేదు.

థియూతో కిసింజర్ చర్చల గురించి వివరాలు ఏమీ వెల్లడికాలేదు.

విక్సన్ నేడు కిసింజర్‌తో చర్చలు జరపడమేకాక, విదేశాంగ మంత్రి విలియం రాజర్స్‌తో కూడా సంప్రతింపులు జరుపుతారని వైట్‌హౌస్ ప్రకటనవల్ల తెలుస్తున్నది

కిసింజర్ వియత్నాం సమస్యపై సమర్పించే వివేదికను వినడానికి ప్రెసిడెంట్ రిపబ్లిక్ విక్సన్ ఉన్నత సైనికాధికారులను, దౌత్య సలహాదారులను పిలిపించారు.

ఇండోచైనా సమస్య పరిష్కారానికి సైగాన్ కల్పించిన ఆటంకం గురించి వివేదికలో వుండవచ్చునని కొందరు అధికారులు భావిస్తున్నారు.

సైగాన్‌లో థియూ, కిసింజర్ చర్చలు ఉద్రిక్తపూరిత వాతావరణంలో జరిగినట్టు తెలుస్తున్నది.

రెండు ప్రభుత్వాలు వున్నాయన్న గుర్తింపును అంగీకరించబోమని లోగడ చెప్పినదానిని మార్చుకొనబోమని సైగాన్ ప్రభుత్వం పట్టుబట్టినట్టు తెలుస్తున్నది.

అస్సాం పరిస్థితి

షిల్లాంగ్‌లో శ్రీ మిర్ధా చర్చలు

షిల్లాంగ్, అక్టోబర్ 24—భాషా సమస్యపై కల్లోలం జరిగిన అస్సాం రాష్ట్రంలోని పరిస్థితుల గురించి స్వయంగా తెలుసుకొనడానికి వచ్చిన కేంద్ర ప్రభుత్వం డేటియు వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ రామ్ నివాస్ మిర్ధా నేడిక్కడ గవర్నర్ శ్రీ బి.కె. నెహ్రూతో శాంతిభద్రతల పరిస్థితి గురించి చర్చలు జరిపారు.

(1వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి సమీక్షించారు.

యూనివర్శిటీల విద్యార్థి ప్రతినిధుల నిర్ణయం

కోర్టుతీర్పువల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి ముఖ్యమంత్రి శ్రీ నరేంద్రరావు వివరించిన అనంతరం ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీల విద్యార్థి ప్రతినిధులు వేర్వేరుగా ముఖ్యమంత్రిని కలుసుకున్నారు.

నవంబర్ అయిదవ తేదీలోగా సంతృప్తికరంగా సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనపక్షంలో ఆ తేదీ అనంతరం ప్రత్యక్ష చర్యకు దిగాలని ఈ ప్రతినిధులు నిర్ణయించారు.

కొందరి వ్యతిరేక వినాదాలు

శ్రీ రామలింగారెడ్డి కళాశాలలో జరిగిన విద్యార్థుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతుండగా ఒక వర్గంవారు హర్షధ్వానాలు చేయగా, మరొక వర్గంవారు నిరసన వ్యతిరేకంగా వినాదాలు చేశారు. ఆయన ప్రసంగిస్తున్నంతసేపు ఈ పరిస్థితి కొనసాగింది.

రెండు గంటలసేపువరకహన్యంగా విద్యార్థి ప్రతినిధులతో జరిగిన చర్చలలో ముఖ్యమంత్రితోపాటు మరి ఎనమండుగురు ఆయన మంత్రిమండలి సహచరులుకూడా పాల్గొన్నారు.

ఒక దశలో ముఖ్యమంత్రిని విద్యార్థులు గుర్చి గుర్చి ప్రశ్నలు వేయగా, ఆయన సమాధానమిస్తూ, రాష్ట్ర సమైక్యతకు ముల్కీ నిబంధనలు అడ్డు రాలేవని చెప్పినట్టు, ఉభయ ప్రాంతాల వారికి న్యాయం చేకూరగలదని హామీయిచ్చారు.

సమైక్యతకు ఎవరి నాయకత్వంలో ఏమైనా వొప్పుకున్నప్పటికీ, అట్టి అడ్డంకులను తొలగించడానికి ప్రభుత్వం పంకోపించదని ఆయన అన్నారు.

ఉభయ ప్రాంతాల ప్రయోజనాలదృష్ట్యా ముల్కీ నిబంధనలకు లాభం యివ్వడం జరుగుతుందని. అమలు జరపడం జరుగుతుందని, సవరించడం జరుగుతుందని ఆయన వివరించారు.

విద్యార్థి ప్రతినిధులు చేసిన పెక్కు ప్రశ్నలకు ఆయన సమాధానాలు యిచ్చారు. ఒక దశలో, ముఖ్యమంత్రి ఎట్టి అసమానతలకు తావులేని స్పష్టమైన హామీ యివ్వాలని ఒకవర్గం పట్టుబట్టగా, సమర పథంలోకి వుండాలని ఒక వర్గం కోరినప్పుడు ప్రతినిధులలో తీవ్రంగా ఉద్రేకాలు ప్రబలాయి

ఈలలు, కేకలు

శ్రీ రామలింగారెడ్డి కళాశాల హాల్స్‌లో ఒకచోట అశాంతికంగా చర్చలు జరుగుతుండగా, హాలు వెలుపలవున్న విద్యార్థుల పెద్ద సంఖ్యలో గుమికూడి కేకలు, ఈలలు వేయసాగారు.

హాలు ప్రవేశద్వారంవద్ద కిల్లింగ్ చుట్టూ జరస్త్రాణధారులైన సాయుధ పోలీసులు కాపలా వున్నారు

కళాశాలవద్ద పోలీసు బలగం బాగావుంది. అలాగే గన్నవరం విమానాశ్రయంలోని ఏలూరు పరగు 10 మైళ్ళ పొడవున పెక్కు చోట్ల పోలీసు బందోబస్తు వుంది.

విద్యార్థుల ప్రతినిధుల సమావేశంలో పెక్కు ప్రశ్నలకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి, ముల్కీ నిబంధనలు కారణంగా విరుద్యోగం పుండబోదని అన్నట్టు తెలుస్తున్నది.

"ప్రధాని సహాయం"

ఒకసారి ప్రధాన మంత్రే రాష్ట్ర సమైక్యతను కాపాడారని. ఈసారి కూడా అదే సహాయం దేనకు తప్పక లభించగలదని. పంతా ఎకర పరిష్కారం కుదిరవచ్చునని శ్రీ నరసింహారావు చెప్పారని తెలిసింది.

శాసన అసెంబ్లీలో హోం మంత్రి కె. కరుణాకరన్ మాట్లాడుతూ, పార్టీ ప్రతిపక్షం లేకుండా దొడ్డ స్వతంత్రమైన ప్రభుత్వం అణచివేయగలదని హెచ్చరించినట్టు తిరువేంద్రం వార్త.

"రోడ్లు, భవనాలు" అన్న సదస్సుకు హైదరాబాద్‌లో ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్ర మంత్రి శ్రీ రాజబహదూర్‌ను, సభాధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావును ఫోటోలో చూడవచ్చు

డార్జిలింగ్‌లో ప్రదాని వ్యతిరేక ప్రదర్శనలు

నేపాలీని అధికార భాషలలో ఒకటిగా గుర్తించాలని కోరుతూ సభలో అల్లరి

వీథులలో కాంగ్రెస్ జెండాలు, స్వాగత ద్వారాలు విధ్వంసం

డార్జిలింగ్, అక్టోబర్ 23—

నేపాలీని దేశ అధికార భాషలలో ఒకటిగా రాజ్యాంగంలో చేర్చాలని కోరుతూ నినాదాలు చేస్తున్న ప్రదర్శకులు నేడు ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి బహిరంగసభను చెడగొట్టడానికి ప్రయత్నించారు.

బహిరంగ సభలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ వుండగానే, కొందరు ప్రదర్శకులు వీథులలో ఊరేగుతూ కాంగ్రెస్ జెండాలను, స్వాగతద్వారాలను ధ్వంసం చేశారు.

ప్రదర్శకులు పెద్దగా నినాదాలు చేస్తుండగా, శ్రీమతి గాంధి తన గొంతును దాగపెంచి, "ఇట్టి ఆందోళనలవల్ల ఏ ప్రయోజనమూ నెరవేరబోదు" అని ప్రకటించారు.

'ఎవరికైనా ఏదైనా కోరికవుంటే వారితో చర్చించడానికి నేను సిద్ధంగానే వున్నాను' అని ఆమె అన్నారు.

అయినా, ప్రదర్శకులు "ఇందిరా గాంధి నశించాలి", "కాంగ్రెస్ నశించాలి" అంటూ నినాదాలు చేశారు.

శ్రీమతి గాంధి తన ప్రసంగంలో నేపాలీ భాషను రాజ్యాంగంలో గుర్తించడంలో ఒకటిగా చేర్చినంత మాత్రాన అది భాషాభివృద్ధికి ఎలా దోహదపడగలదో అనూహ్యంగా వున్నదని ఆశ్చర్యం ప్రకటించారు.

మార్క్సిస్టుల అదృశ్య హస్తం

బహుశా నేపాలిని అధికార భాషగా గుర్తించాలని ఆందోళన చేయవలసిందిగా కొందరిని మార్క్సిస్టు పార్టీ "ప్రోత్సహిస్తూ" వుండవచ్చునని శ్రీమతి గాంధి అనుమానం వెలిబుచ్చారు.

మార్క్సిస్టు పార్టీ అధికారంలో వుండగా ప్రజలకేమీ చేయలేదని అన్నారు. కాగా, ఇప్పుడు ప్రజల సమస్యలపరిష్కారం కోసం కాంగ్రెస్ కొంత ప్రయత్నిస్తున్నదని, ప్రస్తుతపు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేపాలీ భాషను ప్రాంతంలో పోస్టల్ రక్షక, విద్యకు వినియోగిస్తున్నదని అమె అన్నారు.

శ్రీమతి గాంధి బంగ్లా సంక్షోభం గురించి, ఇండో-పాక్ యుద్ధం గురించి ప్రస్తావిస్తూ, తనను అనాడు పంక్షోభం పరిష్కారానికి బంగ్లాకు వెంటనే సైన్యాన్ని పంపమన్నారు విమర్శించారని అన్నారు. కాని, మొదట్లో సైన్యాన్ని పంపివుంటే నేడు బంగ్లాదేశ్ ఏర్పడి వుండేదికాదని అన్నారు. సంవత్సరంలో సమస్య పరిష్కారం కాగలదని తాను చెప్పిన జోస్యం తరువాత ఋజువైనదని అన్నారు. "గరీబీ హటావో" అంతి తేలికైనది కాదని అన్నారు.

శ్రీమతిగాంధి ప్రసంగం ముగిసేసరికి ప్రదర్శకులు అట్టలుసర్దుకొని సరళా మహిళలు కూర్చునే విభాగంగుండా ప్రవేశించారు.

"వెళ్ళిపోవలసింది"గా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే వారిని కోరారు.

ఆ సమయంలో ప్రజావని సమీపిస్తున్న ప్రజలను పోలీసులు అటకాయించవలసి వచ్చింది.

ప్రదర్శకులలో పెక్కుమంది యువకులే. విధ్వంసకాండకు దిగి, పట్టణమంతటా అలంకరించివున్న స్వాగత ద్వారాలను ధ్వంసం చేశారు.

తరువాత వారు పెద్ద ఊరేగింపుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి వెళ్ళి, ప్రదర్శన జరిపారు.

దక్షిణ లావోస్‌లో ఆరు వందలమంది ప్రభుత్వ సైనికుల వధ

పాథెట్‌లావో సైన్యంచే

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 23—దక్షిణ లావోస్‌లో వరి సాగు రాష్ట్రంలో పాథెట్ లావో సైన్యాలు ఒక రాయల్ లావోషియన్ మెత్తాన్ని నాశనం చేయడమే కాక ఆరు వందల మంది ప్రభుత్వ సైనికులను చంపడమే, గాయపరచడమో జరిగిందని సదరు వార్తా సంస్థ నేడు చెప్పడించింది.

గత గురువారంనాడు పాథెట్ లావో దళాలు ఆరు హెలికాప్టర్లను కూల్చివేసినట్టు ఆ సంస్థ వివరించింది.

పాథెట్‌లావో దళాలు ప్రభుత్వ సేనలను బాంగ్‌సెడాన్ పట్టణంనుంచి తరిమివేసినట్టు ప్రకటించాయి.

ఈజిప్ట్ గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలి 13 మంది మృతి

కయిరో, అక్టోబరు 23— ఒక గ్యాస్ సిలిండర్ పేలగా 13 మంది మరణించినట్టు, 35 మంది గాయపడినట్టు తెలుస్తున్నది.

మండుతున్న వస్తువును ఆర్పడానికి గ్రామస్థులు ప్రయత్నించగా ఈ సంఘటన జరిగినట్టు ఒక వార్తాపత్రిక వెల్లడించింది.

"అల్లర్లను కఠినంగా అణచివేస్తాం"

తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి ప్రకటన

మద్రాసు, అక్టోబరు 23—

రాష్ట్రంలో శాంతి భద్రతలను భగ్నంచేయడానికి జరిగే ప్రయత్నాలను, వాటి వెనుక ఏ శక్తులున్నా వాటిని అణచివేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు హెచ్చరించారు

ఇది తన "తుది హెచ్చరిక" అని గుర్తు పోలీసు కాన్‌స్టేబుల్స్‌తో సహా ఐదు ఆయన ఇక్కడి పత్రికల వారికి చెప్పారు. మంది గాయపడ్డారు.

డి. ఎం. కె. జనరల్ కౌన్సిల్ చేసిన తీర్మానాలను వివరించేందుకు కొన్నిరోజుల ఏర్పాటు చేసిన సభలపై జరిగిన అల్లర్లను గురించి శ్రీ కరుణానిధి ప్రస్తావించారు.

శ్రీ ఎం. జి. ఆర్. అంటే తమకు 'అభిమానం' అని చెప్పుకొనే కొన్ని శక్తులు. డి. ఎం. కె. లో ఎన్నడూ సంబంధంలేని శక్తులు, ఒక ప్రతిపక్షానికి చెందిన కొందరు ఈ అల్లర్ల వెనుక వున్నారని శ్రీ కరుణానిధి ఆరోపించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు భగ్నం చేయడానికి వీరు ప్రస్తుత పరిస్థితిని అనేకరంగా తీసుకొంటున్నారని ఆయన అన్నారు. వీరి చర్యలను పోలీసులు అడ్డుకొనగా, దానిని "నిర్బంధ విధానం" అంటున్నారని అన్నారు.

ఇటీవల దౌర్జన్య చర్యలు ప్రజలకు ఇబ్బంది కల్గించినవని. ప్రజల అమ్మకాల నష్టం వాటిల్లినదని ఆయన చెప్పారు.

ఈ సంఘటనల వెనుక డి. ఎం. కె. హస్తం వున్నదని ఆరోపణలు కేవలం "స్వార్థపూ ఖనితాలు"ని అయన పరిహరించారు.

తమిళనాడు మంత్రికి గాయాలు

రామనాథపురంలో గుంపు రాళ్ళు రువ్విన ఫలితంగా

మదురై, అక్టోబర్ 24—డి.ఎం.కె. జనరల్ కౌన్సిల్ ఇటీవల తీర్మానాన్ని విరోధించి రామనాథపురంలో నిన్నరాత్రి ఒక బహిరంగ సభలో తమిళనాడు వ్యవసాయ మంత్రి శ్రీ మన్నై వి. నటరాజన్ స్వామి ప్రసంగిస్తుండగా అయనపై ఎవరో రాళ్ళు రువ్వగా అయన నుదిటికి స్వల్పంగా దెబ్బతగిలింది.

అక్కడ గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేసి, బాష్పవాయువు ఉపయోగించారు. ఈ సంఘటనలో అయిదు పోలీసులు గాయపడ్డారు.

మదురై, అక్టోబర్ 24— డి. ఎం. కె. వార్తా పైలట్ సభ్యుడు శ్రీ ఎల్. రాజంగం మొన్న రాత్రి ఇక్కడ గుండెపోటుతో తమ 40వ ఏట మరణించారు.

దిండిగల్ నియోజకవర్గంనుంచి ఎన్నికైన శ్రీ రాజంగం పార్టీనుంచి శ్రీ ఎం జి ఆర్. సు బహిష్కరించిన పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని వివరించడానికి మొన్న ఇక్కడ ఏర్పాటయిన బహిరంగ సభలో ప్రసంగించారు

అయినకు గుండెపోటు వచ్చిన వెంటనే మరణించారు.

శ్రీ రాజంగం రెండుసార్లు ఆ నియోజకవర్గానికి సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1971లో వార్డు మెంబరు జరిగిన మధ్యంతరపు ఎన్నికలలో గెలుపొందారు.

బాలకార్మికుల్ని ఆయన స్వగ్రామమైన గుడలూరులో తీసుకు వెళ్ళారు. అయినకు భార్య వుంది.

రాజీనామాకు మరొక పౌర మంత్రి బెదరింపు

న్యూఢిల్లి, అక్టోబర్ 23— కేంద్ర మంత్రివర్గంనుంచి రాజీనామా చేయగలనని పాకిస్థాన్ అణ్వస్త్ర శాఖ మంత్రి మొహమ్మద్ రషీద్ బెదరించినట్టు "డాన్" పత్రిక నేడు ప్రకటించింది.

కడచినవారంలో పబ్లిక్ అప్పీల్స్ స్టేట్ మంత్రి మొహమ్మద్ ఖాన్ కార్మికవిధానాలపై విధేయత ప్రకటించగా మంత్రివర్గం నుంచి రాజీనామాచేశారు. అంతకుముందు వ్యవసాయ మంత్రి శ్రీ కసూరి రాజీనామా చేశారు.

తెనాలి, అమలాపురం పట్టణాలలో వేలాది విద్యార్థుల సమ్మె

విజయవాడ, అక్టోబర్ 23—

ముల్కీ నిబంధనల సమస్యపై సుప్రీంకోర్టు తీర్పుపట్ల నిరసనగా తెనాలి, అమలాపురం పట్టణాలలో వేలాదిమంది విద్యార్థులు పెద్దఎత్తున సమ్మె చేసినట్టు ఇక్కడకు అందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

రామచంద్రపురం, అమలాపురంలో హర్తాల్

హైదరాబాదు, అక్టోబరు 23— ముల్కీ నిబంధనలకు నిరసనగా తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం, అమలాపురం పురపాలక ప్రాంతాలలో బంద్రవారం హర్తాల్ జరిగినట్లు దుకాణాలు, హోటలు మూతపడి పట్టు వాలను కార్యాలయాలకు అలస్యంగా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

అంతేకాక ఆఫీసులు, వాణిజ్యాలు చూడూలుగా పని చేశాయని. బస్సులలో రాబోకలు సామాన్యంగా జరిగాయని. ఇలాంటి అశాంతి నేడు ఏర్పడితే ఎర్పాటులేవికావని తెలియవచ్చింది.

చిత్తూరులో జి. ఎస్. ఎ. కాలేజి విద్యార్థులు ముల్కీ నిబంధనలు ఉపసంహరణకు కోరుతూ నాగిస్తున్న నిరవధికసమ్మె మూడవ రోజుకు ప్రవేశించింది.

తెనాలి విద్యార్థుల సమ్మె

తెనాలి, అక్టోబరు 23—స్థానిక వి. ఎస్. ఆర్. కాలేజి. జె. ఎం. జె. కాలేజి. తాలూకా లా వినియర్ కళాశాల, వివిధ పాఠశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు ముల్కీ నిబంధనలకు నిరసనగా నేడు సమ్మె జరిపారు

పై విద్యాసంస్థలన్నీ మూసివేశారు. నిన్న ఇక్కడ జరిగిన కళాశాలలు, హైస్కూళ్ళ విద్యార్థి ప్రతినిధుల సమావేశం కొనసాగా నిర్ణయించి నేడు సమ్మె చేయాలని నిర్ణయించింది.

ఎం.ఎల్.ఎ. శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబరు 23— "ముల్కీ నిబంధనలకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఈ తరుణంలో 1956 పెద్దమనుష్యుల ఒప్పందాన్ని అమలుజరిపి, అనవసరమైన వైరుధ్యాలను తొలగించడమే తక్షణం తీసుకోవలసిన చర్య" అని శాసన సభ్యులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి పత్రికలవారితో అన్నారు.

ఆంధ్రులు ఇప్పటికే ఎన్నో అవమానాలు భరించారని, ఆంధ్రప్రదేశ్ సమైక్యతకోసం వారు ఎంతో ఓరిమి వహించారని ఆయన అన్నారు.

ఇండియా ఆర్థికస్థితి

నవంబర్ 18న కేంద్ర సలహామండలి సమీక్ష

న్యూఢిల్లి, అక్టోబరు 24— దేశం ఆర్థిక పరిస్థితి గురించి, ప్రత్యేకంగా పారిశ్రామికాభివృద్ధి గురించి నవంబర్ 18న పారిశ్రామిక కేంద్ర సలహామండలి సమీక్షించనున్నది.

ఈ మండలి ఇటీవలనే పునర్వ్యవస్థీకరించబడింది.

ఈ సమావేశానికి కేంద్ర పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీపుత్రమ్మణ్యం అధ్యక్షత వహిస్తారు.

విద్యా శాఖ మంత్రితో ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధుల చర్చలు

హైదరాబాద్, అక్టోబరు 24—అఖిల ఉపాధ్యాయుల సంఘాల హైదరాబాద్ ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై తమ సమస్యలను గురించి అంతకుముందు రెండు రోజులపాటు రాష్ట్ర విద్యా శాఖ మంత్రితో జరిపిన చర్చలను గురించి సమీక్షించారు.

మంత్రితో జరిపిన చర్చలవల్ల నిర్దిష్ట ఫలితాలు కలగకపోయినప్పటికీ, పరిష్కారమార్గంలో మంత్రిచేస్తున్న ప్రయత్నాలపట్ల సమావేశంలో సంతృప్తి వ్యక్తం చేశారు. వీలైనంత తొందరలో ప్రభుత్వం ఆ సమస్యలపై నిర్ణయాలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

కాసేపుమండలి సభ్యులు శ్రీ పి. మిశ్రా రావు నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ హెడ్ మాస్టర్ల సంఘ అధ్యక్షులు శ్రీ ఎం. అప్పి నారాయణ, కార్యదర్శి శ్రీ ఎ. వి. సుబ్బారావు నిన్న ముఖ్యమంత్రిని కలుసుకొని, హెడ్ మాస్టర్ల డ్యూటీ అలవెన్సును పెంచవలసిందని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు. ఆ విషయం పరిశీలిస్తానని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

సరసరావుపేటలో పాలశీతలీకరణ కేంద్రం

మంత్రి శ్రీ రాజాని ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

నర్సరావుపేట, అక్టోబరు 23— అయిదు సున్నర లక్షల రూపాయల వ్యయంతో ఇక్కడ నిర్మించిన పాలశీతలీకరణ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రాజాని వెంకటరత్నం నేటి ఉదయం వారు ఎంతో ఓరిమి వహించారని ఆయన అన్నారు.

అయిదు ఎకరాల తూమిని స్థానిక మునిసిపాలిటీ విరాళంగా ఇచ్చింది.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నో చిన్నగ్రామాలకు నర్సరావుపేట కేంద్రమయినందున, ఇక్కడ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు.

ప్రజలు సహకార సంఘాలుగా ఏర్పడి, పశువులను పెంచుతూ పాల ఉత్పత్తి చేయాలని ఆయన సూచించారు.

ముల్కీ సమస్యపై ఒక ప్రశ్నకు ఆయన జవాబిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఆనందం కలిగించిందని, ఆ తీర్పు ఏదైనా తీసుకోవాలన్నా అది పార్లమెంటుకే సాధ్యమని. ఆంధ్రప్రదేశ్‌లోని అన్నిప్రాంతాల ప్రజలకు న్యాయం కలిగే విధంగా తగిన పరిష్కారం చేయడానికి కేంద్ర, రాష్ట్ర నాయకులు కృషిచేస్తున్నారని. అంతవరకు ఓరిమి వహించాలని అన్నారు.

తొలుత మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎ సూర్యప్రకాశరావు స్వాగతోపన్యాసం చేశారు.

తర్వాత డిస్ట్రిక్ట్ ఇంజనీరు శ్రీ కె. రామకృష్ణారెడ్డి ప్రాజెక్టు వివరాలను తెలియజేశారు.

శాసన సభ్యులు శ్రీ డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు పశువుల కొనుగోలుబడ్జెట్టు ఇప్పించాలన్నారు. పశువుల మరిన్ని సరఫరా చేయడంలో మంత్రి చొరవ తీసుకోవాలన్నారు.

శ్రీయుతులు పీఆర్‌వాల్, బి. సత్యనారాయణ, ఆదమ్‌సాహెబ్, కె. వెంకటేశ్వరరెడ్డి, ఎ కృష్ణారావు ప్రభృతులుకూడా ప్రసంగించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళ రెడ్డిగారు సుతారవల్లనుద్రాంతంలో బుక్కపట్నం రిజర్వాయర్ తక్షణం నిర్మించేందుకు కృషిచేయాలని మంత్రివిజ్ఞప్తి చేశారు. పాడ్జనగర్ వీటిని తగిలిన్యాయిదోకమిలిగుడుల చేస్తే, ఆ నీటితో 21 వేల ఎకరాలు సాగు చేయవచ్చని ఆయన అన్నారు.

శ్రీ ఎం. అంజయ్య వందన సమర్పణ చేశారు.

మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ అక్టోబర్ 23 వ తేదీన హిట్టాడుతూ తమ రాష్ట్రంలో దుర్భిక్షపరిస్థితి లోపాన ప్రజల కష్టాలను తొలగించడానికి తక్షణ చర్యలు తీసుకోనకపోతే పరిస్థితి విషమించగలదని హెచ్చరించినట్టు బెంగుళూరు వార్త.

"గ్రామోద్యోగులు సమ్మె విరమించేట్టు చూడాలి"

ముఖ్యమంత్రికి నలుగురు శాసనసభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24—

ఆంధ్రప్రాంతంలో గ్రామాధికారుల సమ్మె విరమించేట్టు జోక్యం కలుగజేసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ నలుగురు శాసనసభ్యులు నేడొక ప్రకటన చేశారు.

సమ్మె పట్ల ప్రజలలో సానుభూతి పెరుగుతున్నది. రాష్ట్రం కరువు పరిస్థితిని ఎదుర్కొంటున్నందువల్ల, ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సమ్మెను కొనసాగించడం వాంఛనీయంకాదని శాసనసభ్యులు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన వారిలో శాసనసభ్యులు శ్రీ టి. చిట్టినాయుడు, శ్రీమతి వి. కళావతి, శ్రీ వి. రామకృష్ణబాబు, శ్రీ ఎంకం ఎర్నుగారం వున్నారు

గ్రామాధికారుల ప్రధాన కోర్కెలకు ప్రభుత్వ అంగీకారం

సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 24— సమ్మె చేస్తున్న ఆంధ్ర ప్రాంతం గ్రామోద్యోగులు సంఘంతో చేసిన కొన్ని ప్రధాన అంశాలను ప్రభుత్వం అంగీకరించింది. గ్రామాధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ సంయుక్త ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రి తీసుకున్న చొరవ ఫలితంగా విద్యాశాఖ మంత్రి శ్రీ కొట్టం శ్రీరాము మూర్తి సమక్షంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, గ్రామాధికారుల ప్రతినిధులతో చర్చించారు. నేడు చర్చలలో ఈ అంగీకారం కుదిరినట్టు వారు తెలియజేశారు.

ఈ నెల 26వ తేదీనసంఘం కార్యవర్గం ఇక్కడ సమావేశమై కుదిరిన అంశాలను సమీక్షించి, తమ భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని వారు తమ ప్రకటనలో తెలియజేశారు.

'వరంగల్లువద్ద కొత్తగా యూనివర్శిటీ ఏర్పాటు'

రాష్ట్రప్రభుత్వానికి నగర పౌర సంఘం విజ్ఞప్తి

వరంగల్లు, అక్టోబర్ 24—

తెలంగాణా ప్రాంతంలోని విద్యార్థుల ఉన్నత విద్య అవసరాలను తీర్చడానికి వరంగల్లువద్ద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి వరంగల్లు పౌర సంఘం విజ్ఞప్తి చేసింది.

వరంగల్లు పట్టణంలో వున్న పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని పెద్ద విద్యాలయంగా అభివృద్ధి చేయడానికి ఒక కోటి రూపాయలు గ్రాంటుగా కేటాయించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆ పౌర సంఘం నిన్న తీర్మానించింది. ఆ కేంద్రం అభివృద్ధికి వడ్డీ ఉపయోగించుకోవానికి వీలుగా ఫౌండేషన్ గ్రాంటుగా మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయవలసిందని, తెలంగాణా ప్రాంతీయ కమిటీకి కూడా ఆ తీర్మానంలో విజ్ఞప్తిచేశారు.

ఆ సమావేశానికి శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, న్యాయవాదులు, బాజిజ్యవేత్తలు, విద్యావేత్తలు, జర్నలిస్టులతోబాటు పురప్రముఖులు హాజరయ్యారు. మేయర్ అధ్యక్షుడు శ్రీ రాజేశ్ రామేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

హైదరాబాద్‌లో వన్యమృగాల ఛాయా చిత్రాల ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబరు 24— లలిత కళా అకాడమీ ఆధ్వర్యంలో నవంబరు మొదటి తేదీనుంచి నాలుగవ తేదీవరకు వన్యమృగాల ఛాయా చిత్రాల ప్రదర్శన ఇక్కడి కళాభవన్‌లో జరుగుతుంది.

శ్రీ ఎస్. టి. పి. బి. విద్యార్థులు విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 24— శాసన మండలి సభ్యులు శ్రీ ఎస్. టి. పి. బి. విద్యార్థులు ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎ పరానికి కూడా సమస్యలేకుండా ముల్కీ నిబంధనలు అమలుపరచి, రాష్ట్ర సమైక్యతను కాపాడే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఈ సమస్య శాసనసభ్యులు, ప్రభుత్వం పరిష్కరించగలిగే పక్షంలో, అర్హులు అర్హత తీసుకోవలసినంత విద్యార్థులు, ప్రజలే. కనుక విద్యార్థులు ఇప్పుడు నిర్ణయం తీసుకొని, సమస్యను క్లిష్టం చేయక వేచిచూడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సోనియా గవర్నమెంటు కాలేజి టీచర్లు రాజీనామాలలో పాల్గొనవారికి స్వేచ్ఛ కావాలని కోరినట్టు హిట్లర్ వార్త.

తహసిల్దార్ స్థాయి వరకు ఉద్యోగాల ప్రాంతీయకరణ

ముల్కీ నిబంధనల అమలుకై శ్రీ వి. శ్రీకృష్ణ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24— ముల్కీ నిబంధనలను ఎలా అమలు జరపాలి లేదా వాటిని ఎలా పరిష్కరించేయాలన్నది సుప్రీంకోర్టు తన తీర్పులో చెప్పనందువల్ల, ఉభయ ప్రాంతాలవారి ప్రయోజనాలకు హాని కలగని విధంగా సామరస్య పూర్వకమైన పరిష్కారం కనుగొనవలసిన అవసరం వుందని శాసన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనలను అమలు జరిపే పద్ధతిని సమగ్ర రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించాలని కూడా సూచించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ రాజధానికి రానున్న సందర్భంగా ఆయన ఒక పత్రికా ప్రకటన చేస్తూ ఈ సమస్యపట్ల తమ పార్టీ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు.

తహసిల్దార

జిల్లాకు రెండు వంతున అభివృద్ధి సంస్థల స్థాపన

కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు మద్రాసులో మంత్రి శ్రీ డి. పి. ధార్ వెల్లడి

మద్రాసు, అక్టోబర్ 23—

సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో పూర్తి చేయడానికి వీలైన అభివృద్ధి సంస్థలను ప్రతిజిల్లాలో ఒకటి, రెండింటిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిందని ప్రణాళికా శాఖామంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు ప్రకటించారు.

ప్రతి రాష్ట్రంలోను ఇందుకోసమై మతి ఇవ్వతగినంత గొప్ప పరిశోధనా ఫలితాన్ని వచ్చే రెండు రోజులలో సర్వే జరుగుతుందని ఆయన నేడిక్కడ ఒక విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

అవసరమైతే యూజమాన్యవ్యవస్థను అభివృద్ధి చేయడానికి కావలసిన సాధనసంపత్తి, నిపుణులను, ఇతర సౌకర్యాలను కేంద్రం సమకూర్చగలదని. అత్యంతకీలకమైన ఈ సంస్థలను త్వరగా సిద్ధం చేయడానికి ఇతర విధాలాకూడా సహాయం చేయగలమని అన్నారు.

స్వల్ప వ్యవధిలో ప్రయోజనాలు సమకూడడానికి గాను అత్యంత జాగూరూకతతో కాలనిర్ణయం చేయాలని, సంస్థలు తగు మాత్రమే వుండాలని శ్రీ ధార్ అన్నారు.

అయితవ్రణాళికకు "సామాజికన్యాయంతోపాటు అభివృద్ధి" అన్నది మార్గదర్శిక మాత్రం కాగలదని ఆయన ప్రకటించారు.

విద్యుదుత్పాదన పెంపుదలకు ప్రాధాన్యత వుంటుందని అన్నారు.

బలహీన వర్గాల పంచేను కార్యక్రమాలను పెంచడానికి పెట్టబడులు హెచ్చుగా వుంటాయని కూడా మంత్రి తెలియజేశారు.

దేశం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నందువల్ల విద్యుదుత్పాదనకు దీర్ఘకాలిక పథకాలతోపాటు స్వల్పకాలిక పథకాలనుకూడా చేపట్టనున్నట్టు, ప్రాంతీయ విద్యుత్ గ్రిడ్స్ కలిసి జాతీయ గ్రిడ్‌గా ఏర్పడడం శక్తివంతమైన పరిష్కారం కాగలదని శ్రీ ధార్ అన్నారు.

పంయుక్తరంగం అన్నది ఉత్పత్తి పెరుగుదలకు దోహదం చేయగలదన్న విశ్వాసంతోనే సంయుక్త రంగం అనే సిద్ధాంతాన్ని పరిశీలించాలని అన్నారు.

ఉమ్మడి రంగం అన్నది నోబెల్ బహుమతి ఇవ్వతగినంత గొప్ప పరిశోధనా ఫలితమని, అయితే ఉత్పత్తిని పెంచడానికి అనుసరించే విధానం మాత్రమేనని వివరించారు.

దేశంలోని థర్మల్ పవర్‌స్టేషన్స్ కోసం 500 మెగావాట్ల జనరేటర్స్ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, డిజైనులను భారత ప్రభుత్వం విదేశాలతో ప్రయత్నిస్తున్నదని మంత్రి శ్రీ ధార్ ప్రకటించారు.

200 మెగావాట్ల జనరేటర్స్ నిర్మాణం వరకు ఇండియా గొప్పతనం సాధించినదని అన్నారు.

వచ్చే శనివారంనాడు పాకిస్తాన్ గవర్నర్ల సమావేశం

నూఢిల్లీ, అక్టోబరు 23—రావల్పిండిలో వచ్చే శనివారం జరగనున్న రాష్ట్ర గవర్నర్లు, ముఖ్యమంత్రుల సమావేశానికి ప్రెసిడెంట్ భుట్టో అధ్యక్షత వహింపవచ్చు.

సమావేశంలో ఇతర అంశాలతోపాటు రాష్ట్రాల మధ్య సమస్యలను గురించి చర్చించనున్నట్టు వాయువ్య సరిహద్దు రాష్ట్ర గవర్నర్ శ్రీ సికిందర్ ఖాన్ ఖాలిద్ ఖాన్ పెషావర్‌లో తెలిపారు.

శ్రీ రామ్‌నివాస్ మిర్ధా

గౌహతి, అక్టోబర్ 24—కేంద్ర హోంశాఖ ఉపమంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్ధా అస్సాంలో రెండురోజుల పర్యటనకు విన్ని ఇక్కడకు వచ్చారు.



వ్యవసాయశాఖా మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నరసరావుపేటలో పాల శీతలీకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తున్నదృశ్యం. పరిషత్తు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి, శాసనసభ్యులు శ్రీ డి. కృష్ణారెడ్డిగార్లను చిత్రంలో చూడవచ్చు

'ఉభయతారకమైనపద్ధతిలో రెండు ప్రాంతాల సఖ్యత'

ముల్కీ సమస్యపై కంకిపాడు సభలో మంత్రి శ్రీ మండలి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) కంకిపాడు, అక్టోబర్ 23—

"ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పువల్ల ఏర్పడిన నున్నితమైన సమస్యకు ఉభయ ప్రాంతాలవారికి ఆమోదయోగ్యమైన పరిష్కారం శాశ్వత ప్రాతిపదికపై జరగాలి. అలజడులు, ఆందోళనలు మన అభివృద్ధినే దెబ్బతీస్తాయి. ఈ సమస్యపై తాత్కాలికోద్రేకాలు మంచివికావు" అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడిక్కడ చెప్పారు.

కంకిపాడులో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణారావు సమస్యలను ఆందోళనల ద్వారా పరిష్కరించలేమని. అందువల్ల పైపెచ్చు నష్టపోతామని చెప్పారు.

"ముల్కీ సమస్యపై ఏర్పడిన పరిస్థితిని పాలకుల సహకారపూర్వకంగా చక్కదిద్దుకోవాలి. పరిష్కారం కోసం పైస్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉభయ ప్రాంతాల వారికి ఆమోదకరంగా, ఎవరికీ నష్టం కలగని విధంగా, శాశ్వతంగా ఈ సమస్యను పరిష్కరించుకోవాలి. ఇందుకోసమే ప్రయత్నం జరుగుతున్నది. ఎటువంటి పరిస్థితిలోను ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు భంగం కలుగకూడదు.

"సమస్యను అడ్డుపెట్టుకొని కొందరు స్వార్థపరులు విడిపోవడానికి చేస్తున్న ప్రయత్నాలు పంచిన కావు జఱిగోద్రేకాల వల్ల, అలజడులు, ఆందోళనల వల్ల పూర్తిగా వెనుకబడి పోతాము రెండేళ్ళ క్రితం తెలంగాణా ఉద్యమం వచ్చింది. దానివల్ల ఎంతో నష్టపోయాము. ఎన్నో పరిశ్రమలు తరిగిపోయాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికే అది దెబ్బగా పరిణమించింది. అయితే తెలంగాణా వచ్చిందా? రాకపోగా ఎంతో వెనుకబడిపోయాము. అభివృద్ధి మందగించింది.

"ఈ ఆంధ్రప్రదేశ్ ఎంతో మంది త్యాగాల ఫలితంగా అవతరించింది. క్షణికోద్రేకాల వల్ల ఎంతోమంది కలలు ప్రతిఫలమైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కుంటుపడుతుంది. ఈ కష్టాలను, నష్టాలను కోరి కొని తెచ్చుకొనవలసిన అవసరం లేదని. యువకులు, విద్యార్థులు ఎటువంటి ఉద్రేకానికి లోను కావద్దని విజ్ఞప్తి చేస్తున్నాను" అని అన్నారు శ్రీ కృష్ణారావు.

ఆంధ్రకేసరి త్యాగాలను గురించి ప్రస్తావిస్తూ, శ్రీ కృష్ణారావు లక్షలు గడించిన ఆ మహానీయుడు గాంధి పిలుపునందుకొని ఆ సిని త్యాగంచేసి. స్వాతంత్ర్యోద్యమంలోకి దూకారు. అఖరికి ప్రాణాలుకూడా ఒడ్డారు. మనం అంత త్యాగాలు చేయనవసరం లేదు. కాని ఆర్థికంగా, సాంఘికంగా ఈ దేశంలో వున్న అందరికీ సమానావకాశాలు ఇస్తామని చేసిన త్యాగాన్ని నెరవేర్చవలసిన బాధ్యత. లక్షలాది పేదప్రజల జీవితాలను మెరుగుపర్చవలసిన బాధ్యత, సమాజంపై వుంది. ప్రభుత్వంపై వుంది. వారి కనీసావసరాలనైనా మనం తీర్చాలి" అని చెప్పాడు.

హరిజనుల అభివృద్ధికి ఫైనాన్స్ కార్పొరేషన్

"హరిజనుల శ్రేయస్సుకు పథకాలను అమలు చేయడానికి ఎదికోట్ల రూపాయల మూలధనంతో ఒక ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. ఇలాగే గిరిజనులకుకూడా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

'పేదరికాన్ని పోగొట్టాలని ప్రధాని చెప్పారు. కష్టపడి పనిచేయడం ద్వారా మాత్రమే ఇది సాధ్యం. పది కోట్ల ఖర్చు చేసి జలహీనవర్గాల వారికి 55 వేల ఇళ్లు కడుతున్నాం. కడచిన సంవత్సరం కోటి ఇరవై లక్షలు ఇళ్ళపై ఖర్చు చేశాము. కాని ఒక్కొక్క జిల్లాకు కోటి రూపాయలు కావాలి. అంటే మొత్తం 20 కోట్లులవాలి. "ఈ సంస్కరణల చట్టానికి ప్రజల సహకారం ఎంతోకావాలి శ్రీ ప్రకాశం రెవన్యూ మంత్రిగా వుండగానే ఈ సంస్కరణలకు పునాది వేశారు. ఆయన స్మృతి చిహ్నంగా ఈనాడు మనం ఈ సంస్కరణల చట్టం అమలు చేస్తున్నాము.

"రాష్ట్రంలో 17 లక్షల హరిజన కుటుంబాలు వున్నాయి. వీరి కివ్వగిలిగిన మిగులు భూమి ఎంతవుంటుంది? చట్టమైతే చేయడం సులభ. అమలుజరపడమే కష్టం. అందుకే ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ చట్టం అమలులో యువకులు, కార్యకర్తల సహకారం కోరారు. యువకులు ముందుకువచ్చి ఈ సంస్కరణల చట్టం అమలుకు తోడ్పడాలి ఆర్థిక వ్యత్యాసాలను తొలగించేందుకు తోడ్పడుతుందన్న ఉద్దేశ్యంతోనే సహకరించాలి. అంతేకాని అందరికీ భూములు లభిస్తాయని కాదు," అని శ్రీ కృష్ణారావు ఉద్బోధించారు.

"సమాజంలో మార్పురావాలి"

"సమాజంలో మార్పురావిదే ఎన్ని సంస్కరణలు చేసినా ఏమీ ప్రయోజనం లేదు. సంస్కరణల కనుగుణమైన మార్పు కూడా సమాజంలో రావాలి. కులం, మత, ప్రాంతీయవర్గ, వర్ణతత్వాలు పోవాలి. ఇందుకు కూడా కార్యకర్తలు కృషి చేయాలి" అని శ్రీ మండలి చెప్పారు.

సభా ప్రారంభంలో శ్రీ కోట నరసింహారావు మంత్రికి, శాసనసభ్యులకు, సభికులకు స్వాగతం చెప్పారు. శాసనసభ్యులు శ్రీయుతులు అనీఫ్‌పాషా, పసంత నాగేశ్వరరావు, శ్రీ కనుమూరి సోమేశ్వరరావు, డాక్టర్ దిమ్మాలపాటి రామారావు, శ్రీమతి ఎలిజిబెత్ నరోజిని ఆనందరాయి, శ్రీమతి కమ్మిల మంగళాయారమ్మ, శాసనమండలి సభ్యుడు శ్రీ అప్పికట్ల జోసెఫ్, శ్రీయుతులు చదలవాడ వెంకటరావు, రాఘవరావునాయుడు, గుత్తా రాజారావు చింతా వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ చెన్నం సూరయ్య ఆంధ్ర కేసరి విగ్రహం ఖర్చును భరించారు. విగ్రహాన్ని నిర్మించిన శ్రీ సంజీవ్‌ను, మంత్రి సన్మానించారు. సభా ప్రారంభానికి ముందు నివేశన స్థలాలు ఇప్పించాలని కోరుతూ పెద్దగ్రామాలకు చెందిన హరిజనులు విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు. శ్రీ దక్కా శ్రీరామచంద్రమూర్తి వందన సమర్పణ చేశారు.

ముల్కీ సమస్యపట్ల ప్రభుత్వం వైఖరి

రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకుల విమర్శ

విజయవాడ, అక్టోబరు 23 — రాష్ట్ర స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి, జనరల్ కౌన్సిల్ సభ్యులు శ్రీ వడ్డి శోభనాద్రీశ్వరరావు, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ సత్యనారాయణ ఇలా ప్రకటిస్తున్నారు:

సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన ఫలితంగా గత 15 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను వేధిస్తున్న సమస్య పరిష్కారమైనట్టు ముఖ్యమంత్రి ప్రకటించడం ఆంధ్ర ప్రాంత ప్రజలను పరిహాస కలవరపరిచింది.

ఆంధ్రప్రాంతంలోని విద్యార్థులు, యువకులు, మేధావులు, విద్యావేత్తలు పరిణతగా పరిస్థితి దిగజారకముందే మేల్కొని, సమావేశాలు నిర్మాణాత్మక నిర్ణయాలుచేసి ఆంధ్ర ప్రజల హక్కులు పరిరక్షించడం కోసం పూనుకోడం ఎంతైనా అవసరం.

"ముఖ్యమంత్రి శాసన సభ్యులతో చర్చించాలి"

ముల్కీ సమస్యపై శ్రీ బెజవాడ పాపిరెడ్డి సూచన

అమలాపురం, అక్టోబరు 23— ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు ధృష్ట్యా రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని పరిశీలించే నిమిత్తం కోస్తా జిల్లాలలో పర్యటిస్తున్న రాజ్యసభ సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డి నేడిక్కడి పత్రికా ప్రకటనచేస్తూ విద్యార్థులు, ఇతర వర్గాలవారు ఈసమస్యపై ఆందోళన చెందుతున్నారన్నారు. తాము సర్యటించిన ప్రాంతాలలో పరిస్థితి తీవ్రతరంగా వున్నందుకు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి ఈ సమస్యను కాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో ధృవీకరించేటందుకు శాసనసభ్యులతో చర్చించాలని శ్రీ రెడ్డి కోరారు.

తెలంగాణా మంత్రులు తొందరపాటు ప్రదర్శించకుండా వుండేటట్టు ముఖ్యమంత్రి చూడాలని ఆయన అన్నారు. ప్రభుత్వం తన కార్యక్రమాన్ని విధానాన్ని ప్రకటించవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు.

న్యూ చూరదాంపూర్

(మణిపూర్), అక్టోబర్ 24— నిరసన సూచకంగా దారి అడ్డులను ధ్వంసం చేయడం జాతికే ప్రమాదకరమని, ఇందువల్ల సత్ఫలితాలు ఒనగూడబోవని రాష్ట్రమంత్రి శ్రీ వి. పి. గిరి అన్నారు.

"మీ వైఫల్యాలకు కారణం సి. ఐ. ఎ. అని చెప్పకండి"

నిజాయితీ, సామర్థ్యం లోపించగా దుష్పరిపాలన పెరిగిందని ప్రధానికి శ్రీ పిలూ మోడి జవాబు

జైపూర్, అక్టోబరు 23—

దుష్పరిపాలన, ప్రభుత్వంలో నిజాయతీ, అర్హతలు విలుప్తం కాగా, ప్రతిది అపసవ్యంగా జరుగుతూవుంటే అమెరికన్ గూఢచారి సంస్థపై బాధ్యతనెట్టవలదని ప్రధాని ఇందిరపై స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ పిలూమోడి నేడు విజ్ఞప్తి చేశారు. ఆమె ప్రతిపక్షాల గొంతు నొక్కివేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని ఆరోపించారు.

ఆయన నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఇండో-అమెరికన్ సంబంధాలు ప్రస్తుతం వున్న స్థితిలో ఇండియా ఆర్థిక, సాంఘిక వ్యవహారాల పట్ల అమెరికా ఆసక్తితో వుండజాలదని అన్నాడు.

అందువల్ల దేశంలో నిజంగా అమెరికన్ గూఢచారి సంస్థ కార్యకలాపాలపై విభేదాలు పనిచేస్తూవుంటే రష్యన్ గూఢచారి సంస్థ కార్యకలాపాలపై విభేదాలు జరుగుతూ వుంటుందని శ్రీ పిలూమోడి వ్యాఖ్యానించారు.

అది అలా వుండగా, 1959 లో మన దేశంలో చైనా రహస్య కార్యకలాపాల గురించి సమాచారం సేకరించడంలో అమెరికన్ గూఢచారి సంస్థ సహకారం కోరిందిభారత ప్రభుత్వమేనని అన్నారు.

ప్రధానమంత్రి అధికారవార్తాసంస్థఅయిన ఆలిండియా రేడియోను తన ప్రతిష్ఠ పెంచుకోడానికి దుర్వినియోగం చేయడమేగాక ప్రతిపక్షాల అభిప్రాయాలను వ్యక్తం చేయకుండా అడ్డుతగులుతున్నారనికూడా ఆయన విమర్శించారు.

ప్రభుత్వంలోని ప్రతిశాఖలోను అవినీతి పెచ్చుపెరిగి పోయిందని. ఉదాహరణకు ఆహార వాణిజ్యసంస్థ సంవత్సరంలో అరు కోట్ల రూపాయలు "దోచివేసింది"అని శ్రీ పిలూమోడి ఆరోపించారు.

తూర్పు గోదావరి మార్కెటింగ్ సొసైటి

కొత్త పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, అక్టోబరు 24— తూర్పు గోదావరిజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి పాలకవర్గం ఎన్నికలు మొన్న కాకినాడలో జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ వల్లూరి పత్తిరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ గొల్లకోటి ధర్మారావు ఎన్నికయారు.

పాలకవర్గం సభ్యులు: సర్వశ్రీ ఇనపకోళ్ళ వెంకట్రాజు చౌదరి, పాకలపాటి వీరవెంకటసత్యనారాయణరాజు, వత్సవాయి సోమరాజు, అల్లంపల్లి రామారావు, ఏలేటి నారాయణమూర్తి, రావు వెంకట రమణ నీతా రామస్వామి, వంతం పద్మనాభం.

వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ వల్లూరి పత్తిరాజు జిల్లా మార్కెటింగ్ సొసైటికి రెండవ తరపు అధ్యక్షులుగా ఎన్నికయారు.

రాష్ట్రంలో నిఘా దాడులు

845 క్వింటాళ్ళ బియ్యం, 566 బస్తాల ఎరువులు పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 23— పౌరసరఫరాల శాఖ విజిలెన్సు విభాగం గత వారాంతంలో రాష్ట్రం మొత్తం మీద జరిపిన దాడులలో 845 క్వింటాళ్ళ బియ్యం, 566 బస్తాల ఎరువులు స్వాధీనం చేసుకుంది.

విజిలెన్స్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. గురునాథరావు నేడిక్కడ మాట్లాడుతూ, ఈ దాడులలో పదిమంది వ్యాపారస్తులను అరెస్టుచేసి వారిపై కేసులు నమోదుచేశామని చెప్పారు.

కడచిన శుక్రవారం రాత్రి మెదక్ జిల్లా జహీరాబాద్‌లో జరిగిన దాడిలో ఒక చౌకదుకాణం యజమాని, అంని కొమారుడు తమ దుకాణం నుంచి మరో ప్రైవేటు షాపుకు బస్తా పందదార తరలిస్తుండగా పట్టుబడ్డారు.

గుంటూరులో కడచిన శనివారం జరిగిన మరొక దాడిలో ఎరువులలో మట్టి, ఉప్పు కలిపి బ్లాక్ మార్కెట్ చేస్తుండగా ఒక వ్యాపారిని అరెస్టు చేశారు. అతడులైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నాడు. 128 బస్తాల ఎరువుల రవాణా చేస్తున్న లారీనికూడా పట్టుకున్నారు.

శుక్రవారంనాడు అనకాపల్లిలో జరిగిన దాడిలో 438 బస్తాల ఎరువులు స్వాధీనం చేసికుని షాపు మేనేజరును ఎరువుల కంట్రోల్ ఉత్తర్వుక్రింద అరెస్టు చేశారు.

ఏలూరులో మరిపాలెంలో స్టాక్ రిజిష్టర్, బిల్లు పుస్తకాలు లేకుండా వ్యాపారం చేస్తున్నందుకు, బిల్లులను, ధరలను తెలియజెప్పనందుకు, దొంగ లెక్కలు చూపిస్తున్న నేరానికి ఒక వ్యాపారిని అరెస్టుచేసి 403 క్వింటాళ్ళ బియ్యం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

రాజమండ్రి, మదనపల్లి, నేల కొండపల్లి, జహీరాబాద్‌లో జరిగిన ఇతర దాడులలో, పట్టాన్ని ఉల్లంఘించినందుకు 400 క్వింటాళ్ళ బియ్యం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

వాటాదారులకు కంపెనీల పరిహారం

అయిదేళ్ళలోగా చెల్లించకపోతే సంస్థలను ప్రభుత్వం మూసివేసేందుకు ఆలోచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 23—

పాక్షికంగా గాని, పూర్తిగాగాని ప్రభుత్వం కంపెనీలను స్వాధీనం చేసికొన్నప్పుడు, అయిదు సంవత్సరాలలోగా క్రొత్తగా వ్యాపారం ప్రారంభించడం, లేదా వాటా దారులకు నష్ట పరిహారం చెల్లించడంలోవిఫలమైన కంపెనీలను మూసివేసే అధికారం ప్రభుత్వానికి వుండాలన్న ప్రతిపాదనను కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నది.

కంపెనీలను స్వాధీనం చేసుకొన్న వెంటనే వాటాదార్లకు నష్టపరిహారం చెల్లించేటట్టు చేయడానికి కంపెనీల చట్టానికి సవరణలు తేవాలని వాటాదారుల జాతీయ సంస్థ ప్రభుత్వాన్ని కోరిందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

కంపెనీ చట్టాల సలహా సంఘం పరిశీలనకు ఈ అంశాన్ని పంపించాలి.

కొత్తగా వ్యాపారం ప్రారంభించడం లేదా వాటాదార్లకు నష్టపరిహారం చెల్లించడంలో విఫలమైన కంపెనీలను మూసివేసే అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి వుండాలన్న అభిప్రాయాన్ని సలహా సంఘం వ్యక్తం చేసింది.

టెండరు నోటీసు

పెనుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం, పః గోః జిల్లా,

రె. క. నెం. 1203/72. A 1.

ఈ దిగువ సమాచారంచిన ఆయుటములకు ఈ పంచాయతీ కార్యనిర్వహణాధికారి వారిచేగాని లేక వారిచే నియమింపబడిన మరియొకరిచేగాని ది. 7-11-1972 వ తేదీ మంగళవారము సాయంత్రము గం॥ 4-00 ల వరకు సీళ్ళు వేయబడిన టెండర్లు స్వీకరింపబడి, అదేరోజు సాయంత్రం గం॥ 4-30 లకు హాజరు కాబడిన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. ఇతర వివరాలు ఈ ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

		రూ.
1.	1973-74 సం॥రంలో ఈ పంచాయతీ పనులకు కావలసిన దారావతు దానా, మేత వగైరా సప్లయి చేయుట.	150/-
2.	1972-73 సం॥రంనకు యీ పంచాయతీ నిబ్బందికి దుస్తులు, పాదరక్షలు వగైరా సప్లయి చేయుట.	50/-
3.	ఈ పంచాయతీకి కావలసిన "6-0 పొడవు, 0-0" డయామీటరు గల R. C. C. పైపులు సప్లయి చేయుట.	15/-
4.	ఈ పంచాయతీ పరిధిలోగల కోతులనుపట్టి, లారీపై తీసుకొనివెళ్ళి అడవిలో విడుచుటకు కోతి 1 కి రేటు తెలుపవలెను.	25-/

(సం) జి. రామారావు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

20-10-72

టెండర్లు పిలుచుటకు నోటీసు

దిగువ తెలియపరచబడిన పనికి 9-11-72 తేదీ మధ్యాహ్నం గం. 3-00 ల వరకు సెంట్రల్ పి. డబ్ల్యు. డి. అప్రూవుడ్ అర్హతగల కంట్రాక్టర్లు మరియు రాష్ట్ర పి. డబ్లు. డి. ఎం. మరియు రైల్వేలు అప్రూవ్‌డ్ లిస్టులోవున్న కంట్రాక్టర్లుకూడా నీలు చేసిన అయిదం రేటు టెండర్లు భారతదేశ అధ్యక్షుని తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. సివిల్ డివిజన్ (పి&టి) హెచ్. నెం. 3-4-847, బరకతాపురా, హైద్రాబాద్-500027 (ఆం. ప్రః) వారిచే కోరబడు చున్నవి.

వ. నెం.	పనియొక్క పేరు	టెండరుకు పెట్టు ఎస్టిమేటు మొత్తము	ఎర్నెస్టుమనీ	టెండరు విలువ (బాహుమతి చేయు బడినది)	కాల పరిమితి
		రు.	రు.	రు.	
1.	విశాఖపట్టణం, మహారాణిపేటలో పి. ఇ. డిస్టాల్ క్వార్టర్ల నిర్మాణం (టైపు-I-13, టైపు II-24, టైపు III-3, మరియు టైపు IV-3.)	5,34,190/-	10,684/-	15/-	15 నెలలు

అదేరోజు మధ్యాహ్నం గం. 3-30 లకు టెండర్లు తెరవబడును. రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ కాబడిన పెడ్యూలు బ్యాంకులో బేరిలోపైనా ఎర్నెస్టుమనీ డిపాజిట్ చేసి డిమాండ్ డ్రాఫ్టు లేదా డిపాజిట్ ఎట్‌కాల్ రశీదు టెండరుతోపాటు పంపవలయును. నిబంధనలు మరియు టెండరు ఫారములు పెట్టు ఒకటికి రు. 15/- లు చెల్లించి, అమలులోవున్న ఇన్‌కంటాక్స్ సర్టిఫికెట్టు మరియు ఎస్‌లిస్టుపెంటు ప్రూఫ్ ఒరిజినల్‌తో దాఖలుచేసి 7-11-1972 తేదీ. మధ్యాహ్నం గం. 5-00 ల వరకు ఆఫీసు పనివేళలో యీ ఆఫీసునుండి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,

సివిల్ డివిజన్ (పి&టి) హైద్రాబాద్-500027

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు మరియు భవనములు)

చిట్ టెండరు నోటీసు

నెం. 8/72-73 తేదీ 13-10-72

సీలువేసిన టెండర్లు. "లంప్‌సమ్" కంట్రాక్టు పద్ధతిపై గుంటూరు రహదారులు, భవనముల శాఖ జాతీయ రహదారి సర్కిలు, మూపరింటెండింగు యింజనీరు వారిచే యీ దిగువ సమాచారంచిన పనులకు, వాటికెదురుగ నూచించిన ప్రకారము రిజిష్టర్డు అయిన కంట్రాక్టర్లనుండి తేది 28-11-72 మధ్యాహ్నము 3 గంటలకు గుంటూరులోని వారి ఆఫీసువద్ద తీసుకొనబడును. టెండర్లు అదేరోజు 3-30 గంటలకు తెరవబడును.

టెండరు షెడ్యూలు కోరువారు, తాము నివిలు పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టుడగ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రజాపనుల శాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టర్లు వారియొక్క పేరుతను, యీ దిగువ పనులలో అనుభవమును ధృవపరచుచు సూపరింటెండింగు యింజనీరు వారికి తృప్తికరమైన దాఖలా చూపవలెను.

వరుస నెం.	పని పేరు	పనికి సంబంధించిన జాతీయ రహదారి ఎగ్జిక్యూటివ్ యింజనీరు	టెండరు షెడ్యూల్లు ఖరీదు అమ్మకపు పన్నుతో సహా రు. పై.	ధరావతు సొమ్ము రు. పై.	పని పూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హత కలిగిన కంట్రాక్టరు తరగతి
1.	2.	3.	4.	5.	6.	7.
(1)	జాతీయ రహదారి నెం: 9 షోలాపూరు-హైదరాబాదు — విజయవాడ రోడ్డు కి. మీ. 238 61 నుండి 240 40 (మైలు 59/4 నుండి 60/4) వరకు సిమెంటు కాంక్రీటు వేయుటంటు నిర్మించుట (మైలేజి విజయవాడనుండి)	గుంటూరు	21,000	8 నెలలు	మొదటి మరియు రెండవ తరగతి కంట్రాక్టర్లు
(2)	కండవల్లి — తాడేపల్లిగూడెము రోడ్డు కి.మీ. 21 (మైలు 12/4) వద్దగల యెనమదుర్రు బ్రిడ్జికి ఎప్రోచ్ రోడ్డు వేయుట సబ్‌పర్కు: మద్రాసుపై పు ఎప్రోచ్ రోడ్డు మరియు కొండెపూడి బానులు మీద వంతెన నిర్మించుట	తాడేపల్లిగూడెం	2350	6 నెలలు	మూడవ తరగతి అ పైన
(3)	జాతీయ రహదారి, నెం: 5 మద్రాసు — కలకత్తా రోడ్డు కి.మీ. 66.30 నుండి 79-50 వరకు (మైలు 309/0 నుండి 317/0 వరకు) శకటపు బాటను బలపరచుటకు దాలస్సు పని చేడి మిశ్రమ పద్ధతి. నాలుగవ విధము	గుంటూరు	103-50	30-000	9 నెలలు	మొదటి మరియు రెండవ తరగతి కంట్రాక్టర్లు

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు 15-11-1972 తేదీ సాయంత్రం 5 గంటలలోగా సూపరింటెండింగు యింజనీరు జాతీయ రహదారి సర్కిలు (రహదారులు, భవనములు) గుంటూరు-4. వారికి చేరవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు నాల్గవ కాలములో సూచించిన విధముగ. ఆయా పనులకు సంబంధించిన మూడవ కాలములో సూచించిన ఎగ్జిక్యూటివ్ యింజనీరు (రహదారి, భవనములు) జాతీయ రహదారి వారి శాఖకు "III Other Rmittances" పద్దునకు జమచేసిన చలానా మాత్రము జత చేయవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు షెడ్యూలు పై సుదహరించిన సూపరింటెండింగు యింజనీరు వారి కార్యాలయములో తేదీ 21-11-72 నుండి 24-11-72 వరకు కార్యాలయము పనిచేయు కాలములో పొందవలెను. పోస్టుద్వారా షెడ్యూలు పంపబడదు

(సం) జి. సి. వెంకటేశ్వరరావు,

సూపరింటెండింగు యింజనీరు,

జాతీయ రహదారి సర్కిలు, గుంటూరు-4.

'ఉద్యోగులలో పరస్పర ద్వేషాలను పెంచవద్దు'

రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 24— "సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం, చరిత్రం ఏ విధంగా వుంటుందో పరిశీలించకుండానే కొందరు ఉద్యోగులలో ఉత్సాహం కలిగిస్తున్నారు. మరి కొందరు ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగులలో పై సమస్యలను రెచ్చగొడుతున్నారు. ఉద్యోగులలో పరస్పరం ద్వేషం రెచ్చగొట్టకుండా సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించుకోవడానికి జరిగే కృషికి దోహదం చేయవలసి వుంటుంది. గతంలో జరిగిన ఒప్పందికలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగులకు రక్షణకల్పించాలి" అని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది.

సమావేశం రెండు రోజులపాటు ఇక్కడి ఫెడరేషన్ కార్యాలయంలో పై ప్రెసిడెంట్ శ్రీ పిల్లా మల్లారావు అధ్యక్షతన జరిగినది. శ్రీ ఎల్. ఎల్లారెడ్డి కార్యదర్శి నివేదికను సమర్పించారు.

సిబ్బంది సంఘం

విజయవాడ, అక్టోబరు 24— ఆంధ్ర ప్రదేశ్ ఆర్. టి. ఎంప్లాయీస్ యూనియన్ టి. ఎం. డివిజన్ విజయవాడ ప్రాంతి విస్తృత సమావేశం శ్రీ వి. వి. మల్లారాజు అధ్యక్షతన మొన్న జరిగినది.

రాష్ట్ర సమైక్యతదృష్ట్యా ముల్కీనిబంధనలపై సవరణలు 15 వ తేదీలోగా శాశ్వత పరిష్కార మార్గాన్ని కనుగొనవలెనని, ఆంధ్ర ప్రాంత ప్రజలకు ఎట్టి అన్యాయం జరగకుండా చేయవలెనని ప్రధానిని అభ్యర్థిస్తూ, కేంద్రం సత్వర చర్యలు తీసికోవడానికి ముఖ్యమంత్రి, మన పార్లమెంటు సభ్యులు, కావసభ్యులు దోహదం చేయాలని కోరుతూ వారు తీర్మానించారు.

నిరాహారదీక్షకు శ్రీ రాంమోహన్ నిర్ణయం

కాకినాడ, అక్టోబరు 24— ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆంధ్ర ప్రాంతానికి అన్యాయం తలపెడితే ఇక ఆంధ్రను వేర్పరచడమో వెంటనే జరుపవలెనని కోరుతూ తాను 28వ తేదీ నుంచి నిరవధిక నిరాహారదీక్ష పూనుకున్నట్టు శ్రీ మరుపాడ రాంమోహన్ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పట్టి పెరిగి, ఆంధ్ర ప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో ఆంధ్ర ప్రాంతంవారు కాందీశీకులు అనిపించుకోవలెనా అని ఆయన ప్రశ్నించారు.

ముల్కీ నిబంధనల సవరణ

శ్రీ ఎమ్. టి. రాజు సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24— ప్రాంతీయ ప్రయోజనాల పరిరక్షణకు ఉద్దేశించిన సంస్థలను, చట్టాలను శాశ్వతంగా వుండేటట్లు చేయడం రాష్ట్ర విచ్ఛిత్తికి దారి తీస్తుందని పార్లమెంటుసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు ప్రకటించారు.

అందరు అంగీకరించిన కేడీనాటికి ఇట్టి రక్షణలు రద్దుకావాలని ఆయన నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనలను కాపాడుతూ సుప్రీంకోర్టు చేసిన తీర్పుపై వ్యాఖ్యానిస్తూ 1956 పెద్దమనుషుల ఒప్పందంలో ముల్కీ నిబంధనలను పదార్థికెట్ సర్వీసులకే పరిమితం చేయాలని అడిగితూనే అయితే వంచత్వరాలు మాత్రమే అమలు జరగాలని మాచించినట్టు ఆయన చెప్పారు.

ఒప్పందంలోని ఈభాగం అమలుకు సంబంధించిన పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్టాన్ని కోర్టు కొట్టివేసినందున వార్షిమెంటు ఎట్టి శాస్త్రాన్ని తిరిగిచేసి ముల్కీ నిబంధనలను సవరించాలని శ్రీ రాజు పేర్కొన్నారు.

పరకాలలో తరగతుల బహిష్కరణ

వరంగల్, అక్టోబరు 24— ముల్కీ నిబంధనలను వెంటనే అమలుపరచి "నానముల్కీ గోబ్యాక్" అని నినాదాలు చేస్తూ స్థానిక విద్యార్థులు తరగతులను బహిష్కరించి ఊరేగింపులు జరిపారు.

స్థానిక జూనియర్ కాలేజి విద్యార్థులు మొన్న, సమావేశపై ముల్కీరూల్స్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును తు. తు. తప్పక అమలుజర్పవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలుపరచని పక్షంలో తీవ్ర పరిణామాలకు గురికావలసివస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పీడ తీర్మానించారు.

"పెద్ద మనుషుల ఒప్పందం అమలుకు కృషి"

విజయవాడ, అక్టోబరు 24— ఇక్కడి పశ్చనారాయణపురంలోని బాంధిక సంస్థ ట్రెండ్స్ కల్చరల్ సెంటర్ అధ్యక్షులు శ్రీ కె. రాజన్ ఈ కింది విధంగా తెలియచేశారు:

"1956 లో పెద్ద మనుషుల ఒప్పందాన్ని అమలుపరచడం ద్వారానే రాష్ట్ర ఉద్యోగులకు వరయిన అవకాశాలను తలుగుచేయడం ద్వారా సమస్య పరిష్కారం కాగలదు. లేకుంటే ఆంధ్రప్రదేశ్ పరిణామే రాష్ట్ర శ్రేయస్కరం కాగలదు.

ఇది ఇస్వార్థమైతే రాష్ట్రపతి అర్డినెన్సు జారీచేయవలసిన అవసరం ఏర్పడగలదు. ఏది ఏమైనా, వెంటనే కేంద్ర ప్రభుత్వం కలుగచేసుకొని సమరస పరచవలెను. సమస్యా పరిష్కారంచేయడం ఎంతైనా అవసరం".

ముల్కీ సమస్యపై నిర్ణయాలు

నిర్మాణాత్మకంగా వుండాలని ప్రభుత్వ తాత్కాలికోద్యోగుల సంఘం నాయకుని సూచన

విజయవాడ, అక్టోబరు 24— ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పును సాకల్యంగా పరిశీలించి నిర్మాణాత్మకమైన రీతిలో నిర్ణయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ తాత్కాలికోద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఎం. ప్రసాదరావు విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర ఎన్. జి. ఓ.లకు రాజకీయాలతో సంబంధంలేదని ఆంధ్ర యువకుల శక్తి వ్యక్తుకోసంతప్ప ఏమ వ్యక్తిగత ప్రయోజనాలకు విద్యార్థులను రాజకీయాలలో దింపడానికివారు ప్రయత్నించడంలేదని ఆయన అన్నారు.

శ్రీ ఎమ్. ప్రసాదరావు, తాత్కాలికోద్యోగుల సంఘం ప్రతినిధులు శ్రీ ఎమ్. వి. ఎస్. సాంబశివరావు, టి. డి. జయప్రసాద్ నిన్న విజయవాడలో యూత్ కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన ప్రాంతీయ సమావేశానికి హాజరయారు.

శ్రీ ప్రసాదరావు ముల్కీ నిబంధనల గురించి ప్రస్తావించలేదు.

అయితే పలువురు వక్తలు "ముల్కీనిబంధనలు" వారి చిన్న సమస్య అని చెప్పడం, విద్యార్థులకు సరిగా వివరించకపోవడం దురదృష్టకరమని శ్రీ ప్రసాదరావు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

శాసనసభ్యుడు ప్రకటన

ముల్కీ నిబంధనల అమలు ఆంధ్ర ప్రాంతం వారికి తీవ్రాహారంవంటివని శాసన సభ్యులు శ్రీ బి. వెంకటరెడ్డి హెచ్చరించారు.

ఇప్పటికే పూర్వపు విశాల రాష్ట్రంలో వుండి ఇప్పుడు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలలో చేరిన వారికి తెలంగాణాలో ఉద్యోగాలు ఎక్కువగా ఉండగా, ఆంధ్ర ప్రాంతం వారికి తక్కువగా వున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రధాని పరిస్థితిని వివరంగా పరిశీలించవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన వివరించారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల అందోళన అనవసరం

శ్రీ టి. కె. ఆర్. శర్మ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24— ఇప్పటికన్నదే ఆమోదించిన జిల్లా స్థాయిలో సబార్డినేట్ సర్వీసుల ప్రాంతీయకరణ సూత్రానికి సుప్రీం కోర్టు తీర్పువల రాజ్యాంగ విలువ లభించిందని, ఆందువల్ల తీర్పు గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని రాదులసీపు మహావిభ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్. ఎల్. ఎ. శ్రీ టి. కె. ఆర్. శర్మ అన్నారు.

వేదొక పత్రికా ప్రకటనచేస్తూ, సంఘ వ్యతిరేక శక్తులు, దార్శనిక రహితులైన వ్యక్తులు జర్మలకు జాతీయకుంఠా అన్ని అంశాలను 1956 పెద్దమనుషుల ఒప్పందానికి అనుగుణంగా నిర్ణయించుకున్నట్టు పృష్ఠం చేయాలని ఆయన అన్నారు.

పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్టంలో చెల్లకున్న నిబంధనలను తగిన విధంగా మార్చవచ్చునని ఆయన అన్నారు.

అయితే పాతబడిపోయిన ముల్కీ నిబంధనలను సుప్రీంకోర్టు తీర్పువల్ల లభించిన విలువ ప్రాంతీయ విభేదాలను తిరిగి రెచ్చగొట్టనదని ఆయన అన్నారు.

భాషా రాష్ట్రాల ఏర్పాటు, చరిత్రాత్మకమైన తెలుగు ప్రజల ఏకీకరణ, కొన్ని ప్రభుత్వోద్యోగాలకు సంబంధించిన అల్పమైన సమస్యకంటె ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణా పేర్పాటు ఉద్యమం కూడా రాజకీయ నాయకుల దోపిడికి గురి అయిన ప్రభుత్వోద్యోగుల ఆసంతృప్తి ఫలితమేనని శ్రీ శర్మ అన్నారు.

1956 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణచట్టం, 1959 పబ్లిక్ ఎంప్లాయ్‌మెంటు చట్టంలోని లోపాలే పాత ముల్కీ నిబంధనల సమస్య తిరిగి తలయెత్తడానికి కారణమని సుప్రీం కోర్టు తీర్పు స్పష్టం చేస్తున్నదని ఆయన అన్నారు.

ప్రధాని సూచించిన అష్టసూత్ర పథకం ప్రకారం ఇప్పుటికప్పుడే ఉద్యోగ గైగొంటున్నారని, పెక్కు సమస్యలు పరిష్కారమైనవని శ్రీ శర్మ వివరించారు. వాంచూ కమిటీ పరిశీలించిన వర్గీయుల సమస్యను ఉన్నతాధికారిసంఘం పరిష్కరించిందని ఆయన వివరించారు.

మూటికి 90 శేషులను సరిచ్చరించారని, ఈ కార్యక్రమమంతా 1956 పెద్ద మనుషుల ఒప్పందం ప్రాతిపదికగా జరిగిందన్న విషయం గుర్తించుకోవాలని ఆయన అన్నారు.

"అయితే ఇప్పుడుఏర్పడిన చిక్కు అంతా గెజిటెడ్ ఆఫీసర్లకు జంటనగరాలలో సర్వీసులకు సంబంధించి మాత్రమే. ఈ విషయంలో కూడా భయపడవలసిన పనిలేదు.

ఈ వివరం 1956 పెద్దమనుషుల ఒప్పందాన్ని ప్రకారమే జర్మలు గైకొంటారు. ప్రధాని అష్టసూత్ర కార్యక్రమంలో ఇది కూడా ఒక ముఖ్యమైన అంశమని" ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును సరిగా అర్థం చేసుకోనకుండా తీవ్రమైన దోరణిలో బాధ్యతారహితంగా మాట్లాడితే రాష్ట్రం ప్రగతికి అడ్డు తగలడానికి ప్రయత్నించే అభివృద్ధి విరోధకులకు, స్వార్థపరులకు మాత్రమే తోడ్పడుతుందని ఆయన హెచ్చరించారు.

ముల్కీ నిబంధనలను పూర్తిగా పునరుద్ధరించడం ఆంధ్రప్రదేశ్ ఎర్పాటుకు ప్రాతిపదిక అయిన పెద్దమనుషుల ఒప్పందాన్ని దిక్కరించడం అవుతుందని, ఇది ఒక రకంగా రాష్ట్ర విచ్ఛిత్తికి కారణమవుతుందని ఆయన అన్నారు.

తూర్పుగోదావరి జిల్లా ఎన్.జి.ఓ.ల సంఘం సూచన

తూర్పు గోదావరి జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం నిన్న ఒక అత్యవసర సమావేశంలో ముల్కీ నిబంధనలవల్ల ఏర్పడిన పరిస్థితిని సమీక్షిస్తూ, రాష్ట్ర సంఘం వెలిబుచ్చిన అభిప్రాయాలను బలపరచింది.

రాష్ట్ర ప్రభుత్వం తొందరపడి నిర్ణయం గైకొనకుండా వివారించే నిమిత్తం వెంటనే చర్యలు చేసుకొని, ముల్కీ నిబంధనలను రద్దుచేస్తూ చట్టంగాని, ఆర్డినెన్సుగాని చేయాలని సమావేశంలో సూచించారు.

పదవగాహన, సహనంతో వ్యవహరించి సమస్య పరిష్కారానికి తోడ్పడాలని మరొక తీర్మానంలో తెలంగాణా ఉద్యోగులు సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

ఎన్. జి. ఓ. లు

ముల్కీ నిబంధనల అమలుకు సంబంధించి కాత్కాలిక ఉద్యోగుల నర్వీస్ క్రమబద్ధం గురించి, ఏజన్సీ అలవెన్స్ చెల్లింపు గురించితమ కోర్కెలను పాలించడగలమని తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం కొత్త గూడెం శాఖవారు స్పష్టం చేశారు.

కార్యక్రమం గురించి నిర్ణయించడానికి సమావేశం జరపవసున్నట్టు కార్యదర్శి శ్రీ పి. భాస్కరరావు చెప్పారు.

అస్తి విలువపై పన్నుకు అమలాపురంలో నిరసన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, అక్టోబరు 24— అస్తి విలువపట్టి పన్ను విధించడానికి, ధరల పెరుగుదలపట్ల నిరసన తెలియజేయడానికి మొన్న ఇక్కడి న్యాయవాది శ్రీ పి. వి. ఎస్. రామారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

అస్తి విలువపట్టి పన్ను విధించడం పట్ల పలువురు వక్తలు, రాజకీయ నాయకులు తమ వ్యతిరేకతను తెలియజేస్తూ ప్రసంగించారు.

ఆహారధాన్యంవంటి విశ్యావసర వస్తువుల ధరలు పెరగడంపట్లకూడా వారు తమ ఆందోళనను వ్యక్తంచేశారు. ధరలు కంట్రోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు.

పట్టణంలోని చౌకదుకాణాలలో నాసిరకం బియ్యం కిలో 1.30 రూపాయలకు ప్రభుత్వం సప్లయిచేస్తున్నదని ప్రభుత్వాన్ని మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. కృష్ణమూర్తి విందించారు.

న్యాయవాది శ్రీ కె. వెంకటరత్నం మాట్లాడుతూ, కొత్త చట్టానికి వ్యతిరేకంగా కోర్టు ద్వారా చర్య తీసుకోడానికి సమైక్య కృషి చేయాలని చెప్పారు.

కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జి. సూర్యనారాయణ మాట్లాడుతూ, వాణిజ్య రంగంలో ఇతరులు చేస్తున్న మోసానికి చిల్లర వర్తకులు తమ బాధ్యత లేనప్పటికి అనేక ఇబ్బందులకు లోనౌతున్నారని చెప్పారు.

జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి హెచ్. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ, ఆహారధాన్యాల బోకు వ్యాపారాన్ని ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. విశ్యావసర వస్తువులను చౌక డిపోల ద్వారా పంపిణీచేయాలని ఆయన కోరారు.

జిల్లా జనసంఘం కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ మాట్లాడుతూ, విశ్యావసర వస్తువుల పంపిణీలో ఏజెంట్ సంస్థలతో ప్రభుత్వం పోటీపడితే ధరల పెరుగుదలను అరికట్టవచ్చునని చెప్పారు.

కార్మిక నాయకుడు శ్రీ కె. వి. రావు ప్రసంగిస్తూ, కోనసీమ ప్రాంతంలో ఆహార వాణిజ్య సంస్థ గిడ్డంగి ఏర్పాటు చేయాలని కోరారు.

పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. పి. మౌలి ప్రసాదరావు మాట్లాడుతూ, అన్యాయమైన, భారమైన పట్టాలకు వ్యతిరేకంగా ఆందోళనకు ఏ నిధిమైన త్యాగం చేయడానికైనా ప్రజలు సిద్ధంకావాలన్నారు.

రేపల్లెలో అనగాని భగవంతరావు ఆర్ట్స్, సైన్సు కాలేజి

ఉన్నత విద్యాశాఖ డైరెక్టరుచే ప్రారంభోత్సవం

విజయవాడ, అక్టోబర్ 24— ఇక్కడకు 25 మైళ్ళ దూరంలోగల రేపల్లెవద్ద ఆర్ట్స్, సైన్సు కాలేజికి ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వం స్థాపించిన ఈ కళాశాలకు శ్రీ అనగాని భగవంతరావు ప్రభుత్వ ఆర్ట్సు, సైన్సు కళాశాల అని పేరు పెట్టారు.

ఈ సందర్భంగా శ్రీ రాజగోపాల్ ప్రసంగిస్తూ, వచ్చే అయిదు సంవత్సరాలలో ఈ కాలేజికి ప్రభుత్వం 25 లక్షలు ఖర్చు పెట్టాలని యోచిస్తున్నట్టు చెప్పారు. కళాశాలను ఆదర్శ సంస్థగా అభివృద్ధిపరచేందుకు రేపల్లె ప్రజలు కనీసం రెండు లక్షలు విరాళంగా ఇవ్వవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

గుంటూరులో బాలికలకు డిగ్రీకాలేజి అవశ్యకత

ఉదారులు ఇందుకు పూనుకోవలెనని జిల్లా విద్యాశాఖాధికారి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, అక్టోబరు 24— గుంటూరు పట్టణంలో బాలికలకు మరొక డిగ్రీ కాలేజి అవశ్యకత వున్నదని, ఇందుకు ఉదారులు పూనుకోవలెనని జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎం. వి. వెంకటరెడ్డి మొన్న ఇక్కడ విజ్ఞప్తిచేశారు.

విద్యా సంస్థలు సంఖ్యలో అధికంగా వున్నా, అక్షరాస్యతలో రాష్ట్రం మొత్తంలో గుంటూరు జిల్లా అయిదవ స్థానాన్ని మాత్రమే అక్రమించకలిగినది. ఈ పరిస్థితిని గుంటూరు జిల్లావాసులు తీవ్రంగా పరిశీలించవలసివున్నదని, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ మొత్తంలో హైదరాబాద్ జిల్లాలో 41 శాతం అక్షరాస్యతకాగా, 1971 జనాభా లెక్కల ప్రకారం గుంటూరు జిల్లా 33.3 శాతంగా అయిదవ స్థానంలో ఉన్నదని, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలు వరుసగా రెండు మూడు, నాలుగవ స్థానాలను పొందాయని, అక్షరాస్యతలో శ్రీలంక స్థానం తీసుకొన్నా కూడా ఈ జిల్లా 17 శాతంలోనే ఉండిపోయినదని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం తుదుమెళ్ళు, నరసరావుపేట, మంగళగిరిలో నూతనంగా జూనియర్ కాలేజీలను స్థాపించారని, బాలికలకొరకు మరొక జూనియర్ కాలేజిని బాపట్లలో ప్రారంభించారని, రాష్ట్రం మొత్తంగా చూసినప్పుడు పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో గుంటూరుజిల్లా అగ్రస్థానం వహించినదని. 12 ఉన్నత పాఠశాలలలో నూటికి మూడు మంది విద్యార్థులు ఉత్తీర్ణులయారని శ్రీ వెంకటరెడ్డి వివరించారు.

గుంటూరుజిల్లాలో ఎలిమెంటరీ పాఠశాలలు 2,560, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 340, హైస్కూళ్ళు 201, ఓరియంటల్ హైస్కూళ్ళు ఆరు, జూనియర్ కాలేజీలు 13, డిగ్రీ కాలేజీలు 14 ఉండగా, గ్రుడ్డి, మూగ, చెవిటివాళ్ళకు రెండు ప్రత్యేక పాఠశాలలను నిర్వహిస్తున్నారు.

జిల్లాలో మూడు లక్షల మంది పిల్లలు ప్రాథమిక పాఠశాలలో, లక్షన్నర మంది పిల్లలు సెకండరీ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు.

90 శాతం పెరండరీ స్కూళ్ళకు శాశ్వత భవనాలు ఉన్నాయి.

అనేక ప్రాథమిక పాఠశాలలకు తగిన వసతి సౌకర్యాలు కూడా లేవని ఆయన చెప్పారు.

ప్రస్తుతం అనేక మంది టీచర్లకు వసతి లేకపోయినా పూరకనే జీతాలు చెల్లిస్తున్నట్టు ఆయన అన్నారు.

విద్యాభివృద్ధి సక్రమంగా జరగవలెనంటే తలిదండ్రులు శ్రద్ధవహించి తరచు పాఠశాల అధికారులతో సమావేశాలు జరపవలెను.

స్వాతంత్ర్య రజతోత్సవ సంవత్సర సందర్భంగా జిల్లాలోని అన్ని హైస్కూళ్ళకు "మీ దేశాన్ని తెలిసికోండి" వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటుచేస్తున్నట్టు, ఈ సందర్భంగా విజ్ఞానయాత్రలతోపాటు అనేకరంగాలలో కృషిసాగించడానికి చర్యలు తీసుకోనున్నట్టు విద్యా శాఖాధికారి శ్రీ వెంకటరెడ్డి అభిప్రాయపడ్డారు.

చింతలపూడిలో నాటికల పోటీలు

చింతలపూడి, అక్టోబరు 24— పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడిలో కళా నిలయం ఆధ్వర్యానది నెంబర్ రెండవవారంలోరాష్ట్ర స్థాయిలో నాటికల పోటీలు జరుగుతాయి. ప్రవాసాంధ్రులు కూడా పాల్గొనే అవకాశాన్ని ఏర్పాటుచేశారు.

ఔత్సాహిక సమాజాల ప్రోత్సాహానికి ఉత్తమ ప్రదర్శనకు బహుమతులను ఏర్పాటు చేసినట్టు, దరిశాస్తులు నవంబర్ అయిదవ తేదీలోపుగా "అధ్యక్షులు, కళా నిలయం, చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా" చిరునామాకు సంపాలని కన్వీనర్ తెలియచేశారు.

భీమవరంలో ఖాదీ స్వర్ణోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, అక్టోబరు 24— పశ్చిమ గోదావరి జిల్లా ఖాదీ గ్రామ పరిశ్రమల సంస్థ ఆధ్వర్యాన ఇటీవల ఇక్కడ వర్తక సంఘం భవనంలో ఖాదీ స్వర్ణోత్సవాలు, భారత స్వాతంత్ర్య రజతోత్సవాలను జరిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన నివేదన సభలో వస్త్ర ప్రదర్శనశాలను మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ తటవర్తి నరసింహారావు ప్రారంభోత్సవంచేశారు. రాష్ట్ర ఖాదీ, గ్రామ పరిశ్రమల సంస్థ డైరెక్టరు శ్రీ ఎన్. రామసుబ్రహ్మణ్యం ప్రదర్శనశాల విశేషాలను వివరించారు. జిల్లా కార్యదర్శి శ్రీ ఎన్. గోపాలరావు పరిచయం చేశారు.

డి. ఎన్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎం. రామకృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యర్రా నారాయణస్వామి, డి. వి. కృష్ణంరాజు, గొట్టుముక్కల శ్రీరామరాజు, డి. ఆర్. ఎల్ఆయిక్ టి. వి. జలపతిరావు, బి. తోవెన్ మొదలయిన వారు సభలో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఖాదీ, గ్రామ పరిశ్రమలకు సంబంధించిన సినిమాను చూపారు.

చెస్టు క్లినిక్ వార్షికోత్సవం

భీమవరం, అక్టోబరు 24— మదనపల్లిలో 30 సంవత్సరాల ప్రత్యేక అనుభవం కలిగి, ఈ ప్రాంత ప్రజలకు సేవచేసే నిమిత్తం "కృపావరం" చెస్టు క్లినిక్‌ను స్థాపించిన డాక్టర్ కె. టి. జెమూవియన్ ఆనువత్రి తృతీయ వార్షికోత్సవం ఇటీవల జరిగినది.

శ్రీ నండూరి గున్నేశ్వరరావు అధ్యక్షతన జరిగినసభలో హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజిలో హృద్రోగ స్పెషలిస్టు డాక్టరు హిదరుఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ జెమూవియన్ సేవలను కొనియాడారు.

శ్రీ జి. కృపానందం డాక్టరు. వి. కృష్ణారావు, శ్రీ అల్లంరాజు సత్యనారాయణమూర్తి ప్రసంగించిన సభలో డాక్టరు జెమూవియన్ తగురీతిన సమాధానం చెప్పారు.

రోటరీ క్లబ్బు ఆదర్శం

భీమవరం, అక్టోబరు 24— స్థానిక రోటరీక్లబ్బు సభ్యులు ఇటీవల ఇక్కడకు రెండు మైళ్ళ దూరంలోవున్న చినమిర గ్రామాన్ని సందర్శించి సుమారు 70మందికి ఉచితంగా నేత్రచికిత్స చేశారు.

ఈ సందర్భంగా డాక్టరు జి. ఎస్. రామభద్రరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నందాయతీ సర్పంచ్ శ్రీ అయ్యగారిరామరాజు రొటేరియన్ సేవలను ప్రశంసించారు.

డాక్టరు పి. వి. శేషగిరావు, డాక్టరు జి. సూర్యనారాయణరాజు వివిధ రోగాలకు చికిత్సలు చేశారు.

విజయనగరంలో 3వసారి 1,113 బస్తాల యూరియా పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, అక్టోబర్ 24— స్థానిక సబ్ కలెక్టర్ శ్రీ హరికృష్ణదాబు ఉత్సాహాన్ను, చుట్టుప్రక్కల గ్రామాలలోను ఎవరికి తెలియకుండా తిరుగుతూ, చీకటి బజారులో సరకులను అమ్మే వర్తకులను, దొంగతనంగా ఎగుమతి, దిగుమతిచేసే వస్తువులను, వ్యాపారస్తులను పట్టుకోవడానికి చేస్తున్న కృషికి ప్రజలు హర్షిస్తున్నారు.

విజయనగరంలో మూడవ పాలిగా మొన్న శనివారం సాయంత్రం సబ్ కలెక్టరు శ్రీ హరికృష్ణదాబు, తహసీల్దార్ శ్రీ బి. వి. రమణ, ఇన్‌ఛార్జి వ్యవసాయ శాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు శ్రీ కె. రామన్నరావు, పోలీసు జవానుల సహాయంతో ఇక్కడి రైలు స్టేషన్ వద్ద రెండు వ్యాగనులతో నిండి వున్న 883 బస్తాల యూరియాను మరొక వ్యాగనులో వున్న 220 బస్తాల యూరియాను స్వాధీనపరచుకొన్నారు.

శనివారంనాడు పట్టివేసిన మొత్తం 1,113 బస్తాల యూరియాను ఆదివారంనాడు ఇక్కడి పేటకు వచ్చిన రైతులకు, పెద్దిపై ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క బస్తాను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మివేశారు.

రాత్రి ఎనిమిది గంటల వరకు క్యూలో ఉంచి, ఉత్సాహంతో రైతులు ఈ ఎరువులను కొనుక్కున్నారు.

బంధరులో ఆడిటోరియం నిర్మాణం

నాలుగు లక్షల వ్యయంతో సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, అక్టోబరు 24— స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్య వర్ధంతి జ్ఞాపకార్థం నాలుగులక్షల రూపాయలతో ఆడుమిక పౌకర్యాలతో ఆడిటోరియం నిర్మించడానికి పుర ప్రముఖులు రాష్ట్ర మంత్రి శ్రీ మూర్తిరాజు సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు ఇక్కడకు వచ్చిన సందర్భంగా కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామరాల బ్రహ్మానందరావు మంత్రికి సన్మానం జరిపారు.

కళలకు నిలయమై భారతీయ రాజకీయాలకు కేంద్రమై, జిల్లా కేంద్రమైన బందరు పట్టణంలో శ్రీ దామోదరం సంజీవయ్యగారి పవిత్ర స్మృతికి చిహ్నంగా ఆడిటోరియం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు.

నాలుగు లక్షల రూపాయలతో ఆడిటోరియం నిర్మాణం జరిగిన పిదప అందులో భాగములుగా సంస్కృతి కళాశాల, నృత్య కళాశాల నిర్వహణ విభాగంగా కూడా నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు.

ఆడిటోరియం నిర్మాణం తాలూకా ఆవిను ప్రాంగణంలోని 6 ఎకరాల స్థలంలో జరగాలని సంకల్పించారు. ఆడిటోరియం నిర్మాణంలో మంత్రి శ్రీ మూర్తిరాజు తమ పూర్తి సహకారం అందజేయగలనని హామీ ఇచ్చారు.

జిల్లా స్థాయిలో జిల్లాలోని మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, సమితి అధ్యక్షులు, కళా సమితులు ప్రతినిధులు, జిల్లా పెద్దలతో కూడిన విస్తృత కమిటీని రూపొందించి కార్యక్రమం నిర్వహించుటకు తాత్కాలిక కన్వీనర్‌గా శ్రీ దామరాల బ్రహ్మానందరావును నియమించారు. ఈ కార్యక్రమాలకు తోడ్పడవలసినదిగా శ్రీ బ్రహ్మానందరావు జిల్లా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఆడిటోరియం నిర్మాణానికి స్థలం చేకరణ విషయంలో శ్రీ మూర్తిరాజు అధికారులతో సంప్రతించారు.

ఆడిటోరియం నిర్మాణానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వములలో ఆర్థిక సహాయం చేయించవలసినదిగా శ్రీ బ్రహ్మానందరావు మంత్రి మూర్తిరాజును కోరారు. ఈ ప్రయత్నంలో పూర్తిగా సహకరించగలనని మంత్రి హామీఇచ్చారు.

ఆడిటోరియం నిర్మాణానికి కన్వీనరు శ్రీ దామరాల బ్రహ్మానందరావు 10 వేల రూపాయలు, వెనుకకడిన తాతుల తరపున శ్రీ కొనకళ్ళ గణపతి, శాసన సభ్యుడు శ్రీ పెదశింగు లక్ష్మణరావులు వంయుక్తంగా వేరొకరు 1 వేల రూపాయలపరి ప్రకటించారు. ఆడిటోరియం నిర్మాణానికి యింకా అనేకమంది ప్రముఖులు తమ విరాళాలను ప్రకటించారు.

పరసాపురం, అక్టోబరు 24 — శాసన సభ్యులు శ్రీ గొట్టుముక్కల వెంకన్న ఒక ప్రకటనచేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి హరిజనవాడలోను, ప్రతివెయ్యిమంది జనాభా కలిగిన గ్రామాలలోను హరిజనులకు ప్రత్యేకంగా బావిడిపోలను ప్రారంభింపవలెనని, ఇందుకు వెంటనే పుత్తడ్వచేయవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

మునిసిపల్ కార్మికులచే 'నిరసన దినం'

అమలాప

శ్రీ వెంకటేశ్వరసాహిత్యమువారి రిజిస్ట్రేషన్)
K.B. పాలెం: నెం. 8 కిరాయిదారు
1. జయవిజయ. 2. వరప్రకటం 3. పెళ్ళి చేసుకుంటే. 4. వింధ్యసంసారం. నెం. 9లోటు. 4000/—లు గెల్చుకోండి వివరములు 20.10.72 ఆంధ్రజ్యోతి (వీక్లీ) చూడండి. గడువిక పైన తెలుపబడిన (వీక్లీలో అచ్చు తప్పు వలన రా. జు. తనే అవారములుగా ఇవ్వబడిన గడ్డలో చివరి 2 గడ్డు కొట్టవేయండి ఇది మా పోటీదారులు గమనింపగోరెదము.

Tenby Pilot

శ్రేష్టతలో. మన్నికలో
సర్ఫేస్ & ఫ్లష్
రేంజ్ ఉపకరణములు
ఉత్తమమైనవి.
అంతర్జాతీయంగా
70 సంవత్సరములకుపైగా
ప్రసిద్ధి చెందినవి.
మీ సేవకు టెంబీ డీలర్లు
సర్వదా సిద్ధం

Raka PENS & BALL PENS
Manufacturers
ASHOK TRADING CO.
18A, JAGJIVAN TRADERS MARKET, NEAR GOAL, BOMBAY-18

శాంతిసాధనకు ప్రపంచ నాయకుల సమష్టి కృషి

ఐక్యరాజ్య సమితి అవతరణ దిన సందర్భంగా ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ సందేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24—

అన్ని దేశాల నాయకులు, సహృదయులు మనస్ఫూర్తిగా కలసి కృషిచేస్తే ప్రపంచంలో శాంతి సాధన సులభం కాగలదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ చెప్పారు.

ఐక్యరాజ్యసమితి అవతరణ దినోత్సవం సందర్భంగా ఒకసందేశమిస్తూ, శాంతివిలసిల్లే ప్రపంచం కోసం ఎంత కృషి జరిగినప్పటికీ, ఏమూలకూడా యుద్ధం లేకుండాచేసినప్పుడే ప్రపంచంలో సుస్థిరశాంతి నెలకొనగలదని ఆయన చెప్పారు.

సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు ట్రెవెలిన్‌స్కి కూడా తమ సందేశంలో ఇట్టి భావాలనే వెల్లడించారు.

శాంతి సాధనకు ఐక్యరాజ్యసమితి ప్రధాన సాధనంగా పనిచేస్తున్నదని ఆయన అన్నారు.

సమితి వియత్నాంలో నిర్వేశించిన అదర్శాలను, సిద్ధాంతాలను వాస్తవంచేయడానికి కృషి జరగాలని ఆయన సూచించారు.

గత సంవత్సరం శాంతి సాధన కృషిలో కొన్ని అరుదూదనలు కనిపించినవని వాల్డీమ్ అన్నారు.

ప్రాక్ ఎస్టోనియా దేశాంతర్య సంబంధాలను పటిష్టం చేయడానికి కృషి జరిగిందని చైనాకు సమితిలో ప్రవేశం లభించిందని, అఫ్రో దేశాల నాయకుల సమావేశాలు జరిగినవని ఆయన అన్నారు.

ఈ పరిణామాలు ప్రపంచంలోని ఇతర వివాదాల పరిష్కారానికి కూడా దారితీస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

వియత్నాం సమస్య, ఎస్టోనియా సమస్య, సైప్రస్, కొరియా వివాదాలు ఇప్పటికీ పరిష్కారం కాకుండా వున్నాయని ఆయన అన్నారు.

ప్రపంచంలో పర్యావరణ, వలస వాదం ఇంకా కొనసాగుతున్నాయని అసమానతలు ఇంకా తొలగలేదని ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్యలన్నిటికి సమాధానంగా దార్శనత కలిగిన నాయకు లందరు నేడు ఒక క్షణంపాటు అయినా యోచించాలని, ఆత్మ విపర్శ చేసుకోవాలని ఆయన సూచించారు.

ఐక్యరాజ్యసమితి సాధించిన విజయాలు దాని ప్రాముఖ్యాన్ని చాటుతున్నవని జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు అన్నారు.

అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించి ప్రవర్తన సూత్రాలను, ప్రమాణాలను రూపొందించడంలో ఐక్యరాజ్యసమితి ప్రముఖ పాత్ర వహించిందని ఆయన పేర్కొన్నారు.

గత 27 సంవత్సరాలుగా శాంతి సాధన కృషిలో పరస్పర ఆశ్రయంలో కృషి జరగాలన్న భావన పెరిగిందని ఆయన వివరించారు.

యుద్ధాన్ని నిర్మూలించడానికి మరింత తీవ్ర కృషి నిర్వహించాలని ఆయన సూచించారు.

"డి.ఎం.కె. చీలికలో కాంగ్రెస్‌కు బాధ్యత లేదు"

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24— తమిళనాడు పాలక ఎడమెన డి. ఎం. కె. చీలికావడంలో కాంగ్రెసు పాత్ర వుందన్న ఆరోపణను కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మొన్న ఖండించారు.

ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, అట్టి ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఇక్కడ కాంగ్రెసు తటస్థంగా వుండన్నారు. అది కరుణానిధికి కాని, ఎం. జి. ఆర్. కు కాని అభిమాని కాదని ఆయన అన్నారు.

ఈ విషయంలో తమ పార్టీ వివరాన్ని తప్పక వివరించవలసి వచ్చిందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

కొలంబో రాజ్యాల సమావేశానికి బంగ్లాకు ఆహ్వానం

పరిశీలకుని హోదాలో పాలొనవలసిందిగా

న్యూఢిల్లీ, అక్టోబర్ 24— వచ్చే సోమవారం ఇక్కడి ప్రారంభం కానున్న కొలంబో ఎతరం రాజ్యాల సంప్రతింపుల సంఘం సమావేశానికి పరిశీలకుని హోదాలో హాజరుకావలసిందిగా బంగ్లాదేశ్‌ను ఆహ్వానం పంపారు. అయితే సర్వత్వం కోసం బంగ్లాదేశ్ పెట్టుకున్న దరఖాస్తును ఇంకా పరిశీలించలేదు.

బంగ్లాదేశ్‌ను పరిశీలకునిగా ఆహ్వానించే విషయమై మొత్తం 24 దేశాలకు ఎవి దేశాలు తమ అభిప్రాయాలను పాన్ పెసిఫిక్‌కు పంపాయి.

అమెరికా, ఆస్ట్రేలియాలతోసహా పలు దేశాలు ఈ ప్రతిపాదనపట్ల హర్షం వెలిబుచ్చాయి.

మూడు దేశాలు పాకిస్తాన్, ఇరాన్, సిరియా మాత్రం బంగ్లాదేశ్ చేరికపట్ల వ్యతిరేకతను తెలియజేశాయి. బంగ్లాదేశ్‌కు సమావేశంలో సర్వత్వంలేదు కాబట్టి కొలంబో ఎతరం రాజ్యాలలో దాన్ని చేర్చుకోవడాని ఇరాన్ వాదించింది.

పాకిస్తాన్ మాత్రం ఏమీ మాట్లాడకుండా, అంతర్జాతీయ సంస్థలలో బంగ్లాదేశ్ చేరికపై తన అభిప్రాయాలు అందరికీ తెలిసినవేనని పేర్కొన్నది.

మద్రాసు నగరంలో జవహర్‌లాల్ నెహ్రూ, రాజేంద్రప్రసాద్, లాల్‌బహదూర్ శాస్త్రి కాంస్య విగ్రహాలను నెలకొల్పడానికి రిజర్వేషన్ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఆమోదించవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada
Editor:
Narla Venkateswara Rao

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 24—

వెండి 1 కి. గ్రా.	435.00
వెండి 10 గ్రా.	5.05

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	430.00
పాలకొల్లులో	450.00
అమలాపురంలో	430.00

అపరాలు

కందులు	170.00
మినుములు	232.00
పెసలు	204.00
శనగలు	127.00
వేరుశనగ నూనె	485.00
రవియాలు	155.00

బియ్యం

అక్కులోళ్ళు 100 కి. గ్రా	125.00
నెంబర్లు	150.00

ధాన్యం

అక్కులోళ్ళు 100 కి. గ్రా.	82.66
నెంబర్లు	—

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, అక్టోబర్ 24— శ్రీ కె. జయప్రకాశ్‌రావు అందించిన ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి.

తెల్ల జొన్నలు	115.00	120.00
పసుపు జొన్నలు	110.00	114.00
పచ్చజొన్నలు	102.00	108.00
పసుపు	150.00	250.00
కందులు	140.00	150.00
ఎర్ర కందులు (చిన్నవి)	120.00	130.00
పెసలు	185.00	190.00
మినుములు	205.00	217.00
శనగలు	130.00	135.00
ఉలవలు	92.00	94.00
బెల్లం	140.00	190.00
నల్లలు	95.00	96.00
తైదలు	95.00	96.00
మొక్కజొన్నలు	94.00	95.00
మిరపకాయలు	250.00	340.00
చింతపండు	140.00	210.00
ఎల్లి గడ్డలు	50.00	65.00
ఉల్లిగడ్డలు	66.00	78.00
గోధుమలు	102.00	105.00
కుసుమలు	126.00	127.00
నువ్వులు	270.00	300.00
ఇలాతి వలుకులు (పెద్దవి)	220.00	230.00
ఆముదాలు	100.00	110.00
పెద్ద కందిపప్పు	210.00	215.00
చిన్నకందిపప్పు	180.00	185.00
పెసరపప్పు	215.00	285.00
మినపప్పు	275.00	285.00
[illegible]	150.00	[illegible]
సిరిశనగపప్పు	190.00	195.00
రవియాలు	132.00	140.00
ఎర్రగోధుమలు	—	—
ఇలాతికాయ	100.00	130.00
సాంబారు	165.00	170.00
కొత్త సాంబారు	140.00	145.00
వేరుశనగపప్పు (సమ్మర్ క్రాప్)		—
రవియాలు		170.00
వేరుశనగ కాయ		—
వేరుశనగ పప్పు		—

సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీ

మైసూరుపై మహారాష్ట్ర స్త్రీల జట్టు విజయం

హైదరాబాద్, అక్టోబర్ 24—

మహారాష్ట్ర స్త్రీల జట్టు పరుసగా అయిదవ సంవత్సరం కూడా జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్‌ను నిలబెట్టుకున్నది. లాల్ బహదూర్ స్టేడియంలో నేటి ఉదయం జరిగిన ఈ పోటీలో మైసూరు జట్టు ఒక పరుగు తేడాతో మహారాష్ట్ర జట్టుపై ఓడిపోయింది.

మహారాష్ట్ర ఏడు పరుగులు చేయగా, మైసూరు ఆరు పరుగులతోనే ముగించింది.

ఈ రెండు జట్ల మధ్య పోటీ చాలా ఎట్టుదలతో సాగింది. రెండు జట్లు మంచి ప్రావీణ్యాన్ని ప్రదర్శించాయి. అయితే మహారాష్ట్ర జట్టు తమకున్న అనుభవం, సామర్థ్యం, ఊహా శక్తితో విజయం సాధించింది.

మహారాష్ట్ర స్కిప్పర్ హుజిక్ మంత్రి టాస్ గెల్చుకొని ప్రత్యర్థిని బ్యాటింగ్‌లోకి పంపారు. మొదటి ఇన్నింగ్స్‌లో మూడవ ఇన్నింగ్స్‌లోను రెండు జట్లు ఒక్క పరుగుకూడా చేయలేదు. అయితే రెండవ ఇన్నింగ్స్‌లో మైసూరు మూడు, మహారాష్ట్ర నాలుగు పరుగులు చేశాయి. నాల్గవ గేములో మహారాష్ట్ర మరొక పరుగు చేసి 6—3 ఆధిక్యత సంపాదించింది.

అయిదవ గేము. చివరి ఇన్నింగ్స్‌లో మైసూరు నష్టం పూరించుకుని స్కోరు సమం చేసుకుంది. అయితే చివరిలో మహారాష్ట్ర ఒక పరుగుచేసి విజయం పొందింది.

జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు

జైపూర్, అక్టోబరు 24— జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు జనవరి మొదటి వారంలో జైపూర్‌లో జరుగనున్నాయని భారత కబడ్డీ సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ జె. ఎస్. మెలోట్ ఒక ప్రకటన చేశారు.

ఈ పోటీలు డిసెంబర్‌లో జలంధర్‌లో జరుగుతాయని కడిసిన శుక్రవారంనాడు సమాఖ్య కార్యదర్శి శ్రీ బి. పి. త్రిపాఠి అలహాబాద్‌లో చెప్పారు.

రంజీట్రోఫీ పోటీలకు ఆంధ్ర జట్టు

విజయవాడ, అక్టోబర్ 24— మైసూరు, కేరళలపై జరిగే రంజీట్రోఫీ పోటీలలో పాల్గొనే ఆంధ్ర జట్టుకు శ్రీ బి. మహేంద్ర కుమార్ నాయకత్వం వహిస్తారని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎస్. వెంకటేశ్వరరావు నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్ర జట్టులో ఎవరెవరు:

శ్రీ బి. మహేంద్రకుమార్ (కెప్టెన్) మిహిర్‌దాదా, టి. శ్రీధర్, హెచ్. రాంప్రసాద్, వి.ఎస్. ఎకేర్, డి.వి.సుబ్బారావు జానీ కసాక్, ఎన్. ప్రభాకరరాజు, కె. హనుమంతరావు, జె. రాజు, వి. రాంమోహన్, శంకర్, రాజేంద్రప్రసాద్, ఎన్. దాసే.

ఆంధ్ర, కేరళ జట్లులమధ్య పోటీ కర్నూలులో అక్టోబర్ 27, 28, 29 తేదీలలోను, మైసూరు, ఆంధ్ర జట్లమధ్య పోటీ

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

పటమట — దుర్గామహల్‌లో
125 వ రోజు
ఉషశ్రీ వారి
మానవుడు-దానవుడు
శోభన్‌బాబు, శారద

కడుపుబ్బనవ్వించే నన్నివేళలు
గలచిత్రం!
చూసి ఆనందించండి
మాతృమూర్తి

14 కేంద్రాలలో
పండంటి కాపురం



Brooke Bond
BRU
INSTANT
COFFEE CHICORY BLEND

ఒక్క బ్రూ మాత్రమే
స్ట్రాంగ్ మరియు కాఫీ
సువాసన కలిగియున్నది

OBM 2711D TEL

రైతులకు సంపాదకీయం

హెచ్చరిక

నీరు పెట్టటం వలన నల్ల రేగడి భూమిలోని మీ పొగాకు పంట నాశనం అవుతుంది.



నల్లరేగడి భూముల్లో పండించే పొగాకు పంటకు ఎప్పుడూ నీరు పెట్టకూడదు. ఎందువల్లనంటే, నీరు పెట్టటం వలన పొగాకులోని క్లోరైడ్ పాళ్ళు ఎక్కువై, రంగు నిలవక పోవటమే కాకుండా గోదాములలో నిలవ చేస్తే పాలిపోతుంది కూడాను. అటువంటి పొగాకుకు గిరాకీ లేదు.

మీరు గనక మీ పొగ చేనుకు నీరు పెడితే, పేను బంక యింకా యితర పీడల వల్ల విపరీతమైన నష్టం కలిగే ప్రమాదం ఉంది.

గత కొన్ని సీజన్లలో, నాగార్జున సాగర్ ప్రాంతములోని రైతులు పొగ చేలకీ, మరీ ముఖ్యంగా ఆలస్యంగా నాటిన వాటికీ లేక వాతావరణ పరిస్థితుల వల్ల పంట ఏపుగా ఎదగనట్లు కనిపించిన వాటికీ నీరు పెట్టేవారు. అప్పట్లో మంచి గిరాకీ గల పొగాకును పండించిన రైతులే, ఇప్పుడు ఆ విధంగా పండించబడిన పొగాకు కొనుగోలు లేనందువల్ల విపరీతంగా నష్టపోయారు.

ఆంధ్ర దేశంలో నల్లరేగడి భూముల్లో పండించే పొగాకు ఎప్పుడూ మెట్ట పంటగానే పండించబడుతోంది. ఇదివరకే వెలువడిన ప్రకటనలలో వివరించబడిన పద్ధతులను అవలంబించటం వలన, రైతులు మేలు రకపు పొగాకును, ఎక్కువ దిగుబడి కలిగిన దానిని పండించగలుగుతారు—అది గూడా నీరు పెట్టకుండా.

అందుకే, మీ నల్లరేగడి పొగ చేనుకు ఎంత మాత్రం నీరు పెట్టకండి. నీరు పెడితే, మీ చేతులతో మీరు మీ పొగ చేనునూ, మీ లాభాల్నీ నాశనం చేసుకున్నట్టే.

వచ్చేసారి, పొగాకు పండించే రైతుల కోసం మళ్లీమరొకటి గూర్చి వివరాల్ని యిస్తాము.

బి ఎల్ టి డి

ఐఎల్‌టిడి పొగాకు శాస్త్రీయ వ్యవసాయపు పద్ధతులకు మూలాధారము.

పొగాకు పండించే రైతుల సదుపాయం కోసం
ఇండియన్ లీఫ్ టొబాకో
డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్
వారిచే ప్రచురింపబడినది.

U-JL-F5-8-TEL

పెద్ద కర్మ

మా తండ్రిగారైన కంచర్ల గోపాలకృష్ణయ్య గారు ది 21-10-72 శనివారం రాత్రి స్వర్గస్థులైనారు. ది 30-10-72 సోమవారం ఉప్పులూరులో మా వ్యగ్రహ మందు పెద్దకర్మ జరుపబడును.

ఇట్లు
కంచర్ల విద్యాసాగర్,
,, గిరిజాశంకరనేత్రాజ్ఞి,
గోపిచంద్‌భార్గవ, పద్మనాభరావు.

ఉప్పులూరు,
21—10—72.

నేడు ప్రారంభము

విజయవాడ శివాలయంవీధిలో
మా రెండవ "షో రూమ్"ను
నేటి నుంచి ప్రారంభించుచున్నామని తెలియ చేయుటకు మిక్కిలి సంతసించుచున్నాము.
మా శాశ్వతాదార్లు, శ్రేయోభిలాషులు తమకు కావలసిన మా "రాజా బ్రాండ్" బంగారు కవరింగు ఆభరణములకు మా నూతన బ్రాంచికి విచ్చేయవలసిందిగా కోరుచున్నాము.

రాజాగోల్డు కవరింగు వర్క్స్
(రిజిష్టర్డు) హెడ్డాఫీసు: మచిలీపట్నం-1.

—: సేల్సు బ్రాంచీలు :—
బీ సెంటురోడ్డు, విజయవాడ 2 ♦ మెయిన్ బజారు, ఏలూరు ♦ చిక్కడపల్లి, హైదరాబాద్ 20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంఘిక సంక్షేమ శాఖ

రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వముచే యివ్వబడే స్కాలర్‌షిప్‌లకు రెన్యూవల్, రివాలిడేషన్ మరియు కొత్త దరఖాస్తులు తీసుకొనుటకు దిగువ తెలియపరచబడిన తేదీ అఖరు తేదీగా తెలియపర్చబడినది.

ఆంధ్రప్రదేశ్ అంతటా

30—9—1972

ఇన్స్టిట్యూషన్లు ఆలస్యముగా తెరచినందునను మరియు అడ్మిషన్లు యింకనూ కొనసాగుతున్నందునను పై తేదీలు పొడిగింపవలసిందిగా ఇన్స్టిట్యూషనల్ అధిపతులను డి ఆనేక రిప్రజెంటేషన్స్ వచ్చియున్నవి. అందుచేత ఆ రిప్రజెంటేషనులు పరిశీలించి, రెన్యూవల్, రివాలిడేషన్ మరియు కొత్త దరఖాస్తులు తీసుకొనుటకు అఖరు తేదీ దిగువ తెలియపరచబడిన ప్రకారము పొడిగింపబడినది. ఆ తర్వాత మరల ఎటువంటి పొడిగింపు జరగదు.

ఆంధ్రప్రదేశ్ అంతటా

31—10—1972

పర్ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేరు.

UNION PUBLIC SERVICE COMMISSION

Indian Administrative Service etc.
Examination, 1972

The Union Public Service Commission have cancelled the examination in the paper on 'Essay' held in the first Session of 5th October, 1972 at Jaipur Centre (sub-Centres Nos. 1, 3 and 4 namely, those at Examination Hall Krishi Bhavan; Conference Hall, Rajasthan State Co-operative Bank Ltd., and Examination Hall, S.M.S. Medical College) for the above examination and have decided to hold re-examination in that paper at Jaipur Centre only. The re-examination will commence at 10.30 A.M on 7th November, 1972. Intimation to each candidate to take the re-examination at the relevant sub-Centre has been sent by Registered letter. Any candidate of the afore-named sub-Centres of Jaipur Centre, who has not received intimation of re-examination should get in touch with the Secretary, Union Public Service Commission, New Delhi (110011), immediately.

davo 560 (32)/72